జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 21 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 256 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:19 AM , సూర్యాస్తమయం : 05:51 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం

**అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ సరఫరాకు అంగీకారం**

వాషింగ్టన్,నవంబర్20(ప్రజాజ్యోతి): భారత్–అమెరికాల మధ్య కీలకమైన రక్షణ ఒప్పందం కుదిరింది. దీంతో అధునాతన జావెలిన్ క్షిపణి వ్యవస్థ మన దేశానికి

మిగతా1 2లో..

## రిలయన్స్ గ్రూప్‌పై ఈడీ చర్యలు

**1400 కోట్ల ఆస్తులు సీజ్!**

న్యూఢిల్లీ,నవంబర్20(ప్రజాజ్యోతి): కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అనిల్ అంబానీకి చెందిన అగడ్ గ్రూప్ కంపెనీలపై పెద్ద చర్యలు తీసుకుంది. కొత్త తాత్కాలిక అటాచ్‌మెంట్ ఆర్డర్ కింద దాదాపు 1400 కోట్ల రూపాయల విలువైన స్థిర ఆస్తులను

మిగతా 2లో..

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

### గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం

### సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు



న్యూఢిల్లీ,నవంబర్20(ప్రజాజ్యోతి): గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును

మిగతా 2లో..

## సీఎం రేవంత్‌తో అనలాగ్ సీఇవో భేటీ

**పలు అభివృద్ధి పథకాలపై చర్చ**



హైదరాబాద్, నవంబర్ 20(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అనలాగ్ ఎఐ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలెక్స్ కిప్‌మాన్ హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి రాష్టాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణను భవిష్యత్ నగరాల దిశగా తీసుకెళ్లడానికి చేపడుతున్న ఏఐ సిటీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాల్లో తర్వాతి తరం 'ఫిజికల్ ఇంటెలిజెన్స్'

మిగతా 2లో..



# పెట్టుబడులకు హైదరాబాద్ వేదిక

- దుబాయ్, సింగపూర్‌లతో పోటీ పడతాం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్



హైదరాబాద్,నవంబర్ 20(ప్రజాజ్యోతి): పెట్టుబడులకు హైదరాబాద్ వేదికగా మారిందని, తాము పక్క రాష్టాలతో కాకుండా దుబాయ్, సింగపూర్ లాంటి దేశాలతో పోటీ పడతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ వేదికగా 6 రోజుల పాటు రెండు విడతలుగా జరిగే తెలంగాణ నార్త్ ఈస్ట్ టెక్నో కల్చరల్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావ్, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ వివిధ రంగాల్లో దూసుకుని పోయేలా కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని అన్నారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. తెలంగాణతో పాటు పాటు 8 ఈశాన్య రాష్టాలకు చెందిన 600 మంది పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో మొదటి దశ ఫెస్టివల్‌లో సినిమాలు, సాహిత్యం వంటి అంశాలపై సెమినార్లు, చర్చా గోష్టిలు, ప్రదర్శనలు ఉంటాయని, 25 నుంచి 27 వరకు సాగే 2వ విడతలో ఆరోగ్యం, సాంకేతికత వంటి అంశాలపై చర్చలు

మిగతా 2లో..

# పదోసారి..

- బీహార్ సీఎంగా నితీశ్ ప్రమాణం
- 27మంది మంత్రులు కూడా ప్రమాణం
- ప్రమాణం చేయించిన గవర్నర్
- కండువా ఊపుతూ హుషారెత్తించిన మోదీ
- హాజరైన మోదీ, అమిత్ షా, చంద్రబాబు



పాట్నా,నవంబర్ 20(ప్రజాజ్యోతి): బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 12లో..

# పంచాయతీకి సర్వం సిద్ధం!

- వారంలో షెడ్యూల్ విడుదల!!
- మూడు దశల్లో లోకల్ ఎన్నికలు
- ఎన్నికల సంఘం తీవ్ర కసరత్తు!
- ఎన్నికలపై ఉన్నతాధికారులతో ఎస్ఈసీ భేటీ
- ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదిక




హైదరాబాద్,నవంబర్20(ప్రజాజ్యోతి): తెలంగాణలో పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికలు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశలుగా జరిగే అవకాశం ఉంది. నోటిఫికేషన్ ఈ నెలా 26 లేదా 27న ప్రకటించనున్నారు. పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు ఫ్రీజ్ కావడంతో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. బీసీ రిజర్వేషన్ల వివాదం కారణం ఇప్పటి వరకూ ఆలస్యం అవుతూ వస్తున్నాయి. మొదటి దశ (డిసెంబర్ 11)లో

మిగతా 2లో..

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక

- డిసెంబర్ 11లోపు నోటిఫికేషన్‌కు ఛాన్స్
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్,నవంబర్ 20(ప్రజాజ్యోతి): పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈనెల 24న హైకోర్టు విచారణకు

మిగతా 2లో..

## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

- పోచారం, అరికెపూడిలతో ముగింపు
- దానం, కడియంలకు మరోమారు నోటీసులు



హైదరాబాద్,నవంబర్ 20(ప్రజాజ్యోతి): సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ

మిగతా 12లో..

## నేపాల్‌లో మళ్లీ జెన్ జెడ్ నిరసనలు

- సిమారా ప్రాంతంలో ఘర్షణలు
- పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగం
- పలుచోట్ల పోలీసుల కర్ఫ్యూ విధింపు

బారా, నవంబర్20(ప్రజాజ్యోతి): నేపాల్‌లోని బారా జిల్లాలో జనరేషన్–జె యువత మరోసారి రోడ్డెక్కింది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్–యునిఫైడ్ మార్కిస్ట్–లెనినిస్ట్

మిగతా 12లో..

## 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

**బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు**

**మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి**

హైదరాబాద్,నవంబర్ 20(ప్రజాజ్యోతి) : కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు

మిగతా 12లో..

# కేటీఆర్‌కు బిగ్ షాక్..

### కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి

### కేసులో కేటీఆర్ అరెస్టుపై సర్వత్రా చర్చ!!



హైదరాబాద్,నవంబర్20(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా –కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ–కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ–కార్ రేసింగ్‌లో రూ. 54.88 కోట్ల నిధుల

మిగతా 2లో..

# సంపాదకీయం

## రాజకీయమంటే హంగామా చేయడమా !

రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీమార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చిన ప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్చోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తిచడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది.అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

## స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక

మొదటిపేజీ తరువాయి..

ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ పక్రియను పూర్తి చేయనుంది. ఈనెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 12,733 పంచాయతీ, 1,12,288 వార్డుల్లో డిసెంబరు 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. ఇదిలావుంటే వచ్చే నెల డిసెంబర్ 11వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరులో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అనంతరం మండలంలోని బస్వాపూర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా గ్రామ పంచాయతీలకు, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు ముందుగా నిర్వహించకపోతే మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు ల్యాప్స్ అవుతాయని చెప్పారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు విధించలేం

మొదటిపేజీ తరువాయి..

పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశిరచింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

## సీఎం రేవంత్‌తో అనలాగ్ సీఇవో భేటీ

మొదటిపేజీ తరువాయి..

సిస్టమ్‌లను ఎలా అనుసంధానించొచ్చన్నది ఈ సమావేశంలో చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి అభ్యర్థన మేరకు తమ ఆధునిక సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌లను ఉ



పయోగించి హైదరాబాద్ నగరం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ట్రాఫిక్ రద్దీ, పట్టణ వరదలు, వాతావరణ మార్పుల అంచనా వంటి అంశాలను పరిష్కరించడంలో సహకరించేందుకు అంగీకారాన్ని తెలిపింది. ఈ పరిష్కారాలు నగర పాలనను స్మార్టుగా మార్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయని అధికారులు భావిస్తున్నారు. అదేవిధంగా రాబోయే డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హాజరయ్యేలా కిప్‌మాన్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

## అమెరికాతో 93 మిలియన్ డాలర్ల ఆయుధ ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

అందనుంది. రష్యాతో పోరులో ఉక్రెయిన్‌కు వరంలా వచ్చిన ఈ ఆయుధానికి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన ఆదరణ ఉంది. భుజం మీద నుంచి గురిపెట్టి ప్రయోగించే ఈ మిసైల్.. కొన్ని వందల సంఖ్యలో రష్యన్ ట్యాంకులను పేల్చేసింది. ఈ క్రమంలో అమెరికాతో 93 మిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను భారత్‌కు విక్రయించేందుకు అగ్రరాజ్యం ఆమోదించింది. జావెలిన్ ట్యాంక్ విధ్వంసకర క్షిపణిని భుజంపై నుంచి శత్రు ట్యాంకుల పైకి గురిపెట్టి ప్రయోగించవచ్చు. దీనిలో 3.7 అడుగుల క్షిపణి, డిస్పోజబుల్ లాంఛ్ ట్యూబ్, కమాండ్ కంట్రోల్ యూనిట్ ఉంటాయి. వాస్తవానికి ట్యాంక్ విధ్వంసకర ఆయుధాన్ని ప్రయోగించిన ప్రదేశం నుంచి పొగ, వేడి వెలువడతాయి. ప్రత్యర్థులు హీట్ సెన్సర్లతో వాటిని గుర్తిస్తారు. కానీ, జావెలిన్‌లో తొలుత ట్యూబ్ నుంచి ఓ మోటర్ క్షిపణిని బయటకు కొంతదూరం విసురుతుంది. ఆ తర్వాత క్షిపణి మోటార్ పనిచేయడం మొదలుపెట్టి లక్ష్యం వైపు దూసుకెళుతుంది. దీనిని కంప్యూటర్‌తో నియంత్రిస్తారు. దీంతో కచ్చితంగా జావెలిన్‌ను ఎక్కడినుంచి ప్రయోగించారో శత్రువుకు అర్థం కాదు. ఈ లోపు ప్రయోగించిన వారు సురక్షిత ప్రదేశంలో దాక్కోవచ్చు. రీయాక్టివ్ ఆర్మర్ రక్షణ కవచాలను ఛేదించి.. ట్యాంకును ధ్వంసం చేసేలా దీనిలో రెండు దశల్లో పేలుడు పదార్థాలను అమర్చారు.

## రిలయన్స్ గ్రూప్‌పై ఈడీ చర్యలు

మొదటిపేజీ తరువాయి..

స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు, ఇప్పటి వరకు అగడ్ గ్రూప్‌కు చెందిన మొత్తం 9000 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది. స్వాధీనం చేసుకున్న ఈ ఆస్తులు నవీ ముంబై, చెన్నై, పూణే, భువనేశ్వర్‌లో ఉన్నాయి. ఈ చర్య మనీ లాండరింగ్‌కు సంబంధించిన దర్యాప్తులో భాగం. దర్యాప్తు కొనసాగుతోందని, అవసరమైతే మరిన్ని ఆస్తులను అటాచ్ చేయవచ్చని తెలిపింది. తంలో కూడా ఇదే దర్యాప్తులో భాగంగా 7500 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది, ఇది అంబానీ గ్రూప్ కంపెనీలకు సంబంధించిన ఆర్థిక అవకతవకలపై ఆధారపడి ఉంది. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. ఆస్తుల స్వభావం, దర్యాప్తు పరిధిలోకి వచ్చే లావాదేవీలతో వాటి సంబంధం గురించి మరిన్ని వివరాలను విడుదల చేస్తుందని భావిస్తున్నారు. ఆగస్టులో ఈ ఏజెన్సీ చివరిసారిగా అంబానీని ప్రశ్నించింది. దర్యాప్తు జైపూర్-రింగాస్ హైవే ప్రాజెక్టుకు సంబంధించినది, దీని కోసం 2010లో రిలయన్స్ ఇన్‌ఫ్రాకు కాంట్రాక్ట్ లభించింది. ఈ ప్రాజెక్టు నుంచి 40 కోట్లు (సుమారు %వి%1.2 బిలియన్లు) సూరత్‌లోని షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు బదిలీ అయ్యాయని ఏజెన్సీ ఆరోపించింది.

# పంచాయతీకి సర్వం సిద్ధం!

మొదటిపేజీ తరువాయి..

4,000కు పైగా గ్రామ పంచాయతీలు, 100 ఎంపీటీసిలు కవర్ అవుతాయి. రెండవ దశ (డిసెంబర్ 14)లో మరో 4,000 పంచాయతీలు, మూడవ దశ (డిసెంబర్ 17)లో మిగిలిన 4,769 పంచాయతీల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. మొత్తంగా 12,769 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు 1.67 కోట్ల మంది ఓటర్లు అర్హులు, 1 లక్షకు పైగా అభ్యర్థులు పోటీ పడవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు 2020 అక్టోబర్‌లో జరగాల్సినప్పటికీ, బీసి రిజర్వేషన్ వివాదాలోత ఆలస్యమయ్యాయి. ఆర్టికల్ 243%జు% ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరపాల్సినప్పటికీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి మాత్రమే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం పట్టుదల చూపింది. అయితే హైకోర్టు జూన్ 2025లో "సెప్టెంబర్ 30 వరకు పూర్తి చేయాలి" అని ఆదేశించింది. అయితే, బీసి కమిషన్ నివేదికలు, 42% బీసి కోటా వివాదాలు, సెప్టెంబర్ 2025లో ప్రకటించిన పాత షెడ్యూల్ పై హైకోర్టు స్టే ఇచ్చింది. తాజా క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి "గ్రామ పంచాయతీలు మాత్రమే డిసెంబర్‌లో జరుగుతాయి, కోర్టు తీర్పు తర్వాత" నిర్వహించాలని నిర్ణయించారు. పంచాయతీలకు రావాల్సిన మూడువేలకోట్ల నిధులు ఆగిపోకుండా పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని అనుకుంటున్నారు. ప్రజాపాలన వారోత్సవాలు తొమ్మిదో తేదీతో పూర్తవుతాయి. ఆ తర్వాత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరిగేలా షెడ్యూల్ ఖరారు చేయనున్నారు. రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో ఎస్ఈసీ రాణికుముదినీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి రాణికుముదినీ తెలిపారు. గ్రామాల్లో ఓటరు జాబితాలో పొరపాట్ల సవరణ ప్రక్రియ ఈనెల 23 వరకు పూర్తి కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 12 వేల 733 పంచాయతీలు, లక్ష 12వేల 288 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది.

# కేటీఆర్‌కు బిగ్ షాక్..

దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి.

# పెట్టుబడులకు హైదరాబాద్ వేదిక



ఉంటాయని చెప్పారు. రోజూ 2వేల మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, 40 మంది పౌర పురస్కార విజేతలు కూడా దీనికి హాజరవుతారని గవర్నర్ కార్యాలయ కార్యదర్శి దాన కిశోర్ తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య సాంస్కృతిక వారసత్వం ఇచ్చి పుచ్చుకోవడానికే కాదు ఒకరి ఉత్పత్తులు మరొకరు అమ్మడానికి, కొనడానికి దోహదం చేస్తుందని త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి అన్నారు. సంస్కృతి, సహజ వనరుల పరంగా ఈశాన్య రాష్ట్రాలు ఎంతో గొప్పవని.. మన దేశం అతిథి దేవో భవ అంటే వారు అభివృద్ధి దేవో భవ అంటున్నారని తెలిపారు. సంక్షేమ ఫలాలు అందరికీ చేరడమే అసలైన అభివృద్ధి అన్నారు. తొలి రోజు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కళాకారులకు గవర్నర్ బహుమతులు అందజేశారు. మిజోరాం యువజన సర్వీసులు, క్రీడల మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం -7
(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)
కలెక్టర్/సంయుక్త కలెక్టర్/ స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)/ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
రూఢీ ప్రకటన

గెజిట్ నెం.106/2025 తేది:17-11-2025
జిల్లా కలెక్టర్ కార్యాలయపు ఫైల్ నెం.ఙ4/3918/2025 తేది:11-11-2025
ఫైల్ నెం. సి/1189/1/2017 తేది:10-11-2025

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన యాదాద్రి భువనగిరి జిల్లాలో గుండాల మండలం గుండాల గ్రామములో విస్తీర్ణము ఎ.0.24 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగంగా JCRGLIP-Phase-III 24R of L2 Main Canal Package-7 Nawabpeta Reservoir నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి-భువనగిరి జిల్లాలో గుండాల మండలం గుండాల గ్రామములో విస్తీర్ణం ఎ.0.24 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం దేవాదుల ప్రాజెక్టు నిర్మాణములో భాగంగా JCRGLIP-Phase-III 24R of L2 Main Canal Package-7 Nawabpeta Reservoir నిర్మాణములో భాగముగా దిగువ భూమి అవసరమైనందున ఈ క్రింది చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూల్
గ్రామం: గుండాల మండలం: గుండాల జిల్లా:యాదాద్రి భువనగిరి

| సర్వే నెం. విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ/ఇనాం) | పట్టాదారుని పేరు తండ్రి/భర్త పేరు | అనుభవదారుని పేరు తండ్రి/భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | [illegible] |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 284/ 0.05 | ఖుష్కి/ పట్టా | బాదె జానయ్య (ఇస్తారి), బాదే మాణిక్యం (మీనయ్య), బాదే సుధాకర్(సుందరయ్య), బాదే సుధాకర్(సుందరయ్య), బాదే సుధాకర్(సుందరయ్య), బాదే ఐలయ్య (జానయ్య), బాదే సునీల్(సూరయ్య), పెరుమాల స్వరూప (ప్రభాకర్), బాదే సామేలు (అబ్రహం), బాదే ఇద్దయ్య (అబ్రహం), బాదే సద్రక్ సన్ (సామ్యూల్), శ్రీపతి సుభాష్ (రంగయ్య), శ్రీపతి సుభాష్ (రంగయ్య), సిరికొండ చంద్రయ్య(గౌరయ్య), బదే సోమయ్య (బదే స్వామి దాసు) | జంగ | 0.05 | |
| 286/ 0.19 | ఖుష్కి/ పట్టా | శ్రీరాముల కృష్ణ తండ్రి సర్వయ్య | శ్రీరాముల కృష్ణ తండ్రి సర్వయ్య | 0.13 | |
| | | శ్రీరాముల పిచ్చమ్మ భర్త చంద్రయ్య | శ్రీరాముల పిచ్చమ్మ భర్త చంద్రయ్య | 0.06 | |
| | | | మొత్తం: | 0.24 | |

సెక్షన్ 16 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి-భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR RO.No.845/LA/PP/Advt/Pub/2025-26

## బాలల హక్కులు బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన



**ఖానాపూర్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** మైనర్ బాల బాలికల హక్కులు బాల్య వివాహాలపై ఖానాపూర్ మండల పరిషత్ అధికారి రమాకాంత్ సిడిపిఓ శ్రీలత ఎంపీ ఓ రత్నాకర్ రావుల ఆధ్వర్యంలో జరిగింది. మండలంలోని పాత ఎల్లాపూర్ హైస్కూల్లో గురువారం ఈ మేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి బాల బాలికలకు హక్కుల పట్ల సూచనలు చేశారు ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల శారీరక రుగ్మతలు కలిగి బాల బాలికల ఎదుగుదల క్షీణిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆసురి రమాదేవి అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలను చేస్తున్నట్టు సిడిపిఓ శ్రీలత తెలిపారు.

## మత సామరస్యానికీ ప్రతీకగా నిలిచిన షేక్ అలీ

- అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు
- అయ్యప్ప స్వాములపై తన భక్తిని చాటుకున్న అలీ
- గత ఆరు సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు బిక్ష





**బోథ్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** మతసామరస్యానికి మన దేశంలో కొదవలేదు. ప్రపంచంలోనే మన దేశం సమైక్యతకు ప్రాతిక ప్రతిరూపంగా నిలుస్తుంది. అన్ని పండుగలను కుల మతాలకతీతంగా సామరస్య పూర్వకంగా కలిసిమెలిసి జరుపుకుంటారు. ఈ క్రమంలోనే బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన దూదేకుల కులస్తుడు షేక్ అలీ గురువారం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ రంజాన్ పండుగను ఎంత పవిత్రంగా కఠోర ఉపవాసాలతో జరుపుకుంటాము అలాగే అయ్యప్ప స్వాములు నెల రోజులపాటు కఠిన నియమాలతో అంతే గొప్పగా స్వామి పై తన భక్తిని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. ఎటువంటి భేదభావ్యం లేకుండా అన్ని పండుగలను కుల మతాలకతీతంగా ఐక్యమత్యంతో కలిసి జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఆ స్వామి ఆశీస్సులతో సమాజం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి బద్దం రమణారెడ్డి, అరుణ్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, విజయ్ రెడ్డి, జైపాల్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, సంతోష్, రమేష్, భోజన్న, స్నేహిత్ రెడ్డి పురుషోత్తం, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## పంటల కొనుగోళ్లు పకడ్బందీగా సాగాలి - జిల్లా అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో పంటల కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంటల కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి, సోయా, పత్తి, మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించి కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 14,760.56 క్వింటాళ్ల వరి ధాన్యం, 5,746 క్వింటాళ్ల సోయా, 7,715 క్వింటాళ్ల మొక్కజొన్న, 66,140 క్వింటాళ్ల పత్తి పంటను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. తగు తేమ శాతం వచ్చిన తరువాతే రైతులు తమ




పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తుందని తెలిపారు. 7 క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చిన రైతులు తమ వివరాలను మండల వ్యవసాయ అధికారుల ద్వారా నమోదు చేయించి, పంట ఉత్పత్తి పరిశీలన చేపట్టించుకోవాలన్నారు. ఆ వివరాలను కొనుగోలు కేంద్రాలకు అధికారులు అందజేస్తారని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 351 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యానికి వంద శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తిచేయాలని, ప్రతీ కేంద్రంలో ప్యాడి క్లీనర్లను ఉపయోగించాలని సూచించారు. కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంటల కొనుగోలులో రైతులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అన్ని కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. పత్తి రైతుల సౌకర్యార్థం 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబరు, 88972 81111 వాట్సాప్ నెంబర్లు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, మార్కెటింగ్ అధికారి గజానంద్‌తో పాటు సిసిఐ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందిగా ఎన్నికల నిర్వహణ - రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు చోటుచేసుకో కుండా అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికల సమాయత్తాలపై గురువారం ఆమె హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి శాఖ పెద్దపీట వేశాల న్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, రిజర్వేషన్ల




కేటాయింపు, శాంతిభద్రతల బందోబస్తు వంటి అంశాలపై అధికారులు ఒకటికి రెండుసార్లు పరిశీలనలు చేయాల్సిన అవసరాన్ని ఆమె గుర్తుచేశారు. ఎన్నికలను మూడు విడతలలో నిర్వహించే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు పని చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల పరిశీలకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితాను వెంటనే పంపించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు యథావిధిగా కొనసాగుతున్నాయని, అధికారులు ప్రతి అంశాన్ని పర్యవేక్షిస్తూ ఎటువంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, పంచాయతీ రాజ్, పోలీసు, రెవెన్యూ శాఖలకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కీలక ఖనిజాభివృద్ధి కమిటీలో సింగరేణి ఛైర్మన్

### నీతి ఆయోగ్ నియమించిన పలు ఖనిజ పరిశ్రమలలో సింగరేణికి అగ్రస్థానం

**మంచిర్యాల, 20, నవంబర్ (ప్రజాజ్యోతి) :** దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న కీలక ఖనిజాలను గుర్తించడం, అన్వేషణ జరపడం ఉత్పత్తి చేయడం కోసం ఒక జాతీయ స్థాయి కమిటీని నీతి ఆయోగ్ నవంబర్ 19 వ తేదీ న నియమించింది. ఈ కమిటీకి ఛైర్మన్ గా ఐఐటి- ఐఎస్ఎం సంస్థ అడ్వైజర్ (మినరల్స్) డాక్టర్ డీకే సింగ్ ను, కమిటీ సభ్యులుగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ (ఐ.ఎం.ఎం.టి) డైరెక్టర్, సింగరేణి సంస్థ ఛైర్మన్ తో పాటు నైవేలీ లిగ్నైట్ కంపెనీ, కోల్ ఇండియా, గుజరాత్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ల ఛైర్మన్లు ఇంకా పలు పరిశ్రమల విభాగాల నుంచి మరో ఆరుగురిని సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ ఉద్దేశాన్ని నీతి ఆయోగ్ వివరిస్తూ 21 వ దశాబ్దంలో కీలక ఖనిజాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని , ముఖ్యంగా ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్లలోనూ, గనుల్లోనూ, థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి వెలువడుతున్న ఫ్లై యాష్, బాటమ్ యాష్ లోనూ, బొగ్గు సీముల్లో ఉన్న కనీసం 10 రకాల కీలక ఖనిజాలను గుర్తించడానికి, దేశంలో కనీసం 20 ప్రదేశాలలో ఉన్న కీలక ఖనిజాల ఉనికిని తెలుసుకొని సత్వరమే అక్కడి శాంపిల్స్ ని పరిశీలించడం, అన్వేషణ జరిపించడం, ఉత్పత్తికి గల అవకాశాలను పరిశీలించడం వంటివి



ఈ కమిటీ వారు అధ్యయనం చేయాల్సి ఉంటుందని, అధ్యయన నివేదికను ఏడాదిలోగా సమర్పించాలని కూడా తెలిపింది . నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత ప్రోత్సహించే విధంగా ఈ కమిటీ చురుకుగా పనిచేయాలని సూచించింది. కీలక ఖనిజాల లభ్యత, విస్తరణ ఎంత ఉంది అనేది గుర్తించి, అనంతరం శాంపిల్ అనాలసిస్ జరిపించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కీలక ఖనిజాల ఉనికి నిర్ధారించబడినట్లైతే, పరిశ్రమల వారు సొంతగా కానీ లేదా ఉమ్మడి భాగస్వామ్యంతో, ఇతరులతో కలిసి గాని ఉత్పత్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనిపై లోతుగా అధ్యయనం చేసి సంపూర్ణ నివేదికను 12 నెల లోగా సమర్పించమని నీతి ఆయోగ్ కోరింది. సింగరేణి సంస్థ ఇప్పటికే కీలక ఖనిజాల (క్రిటికల్ మినరల్స్) రంగంలో దూకుడుగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో, సింగరేణి ఛైర్మన్‌ను జాతీయ కీలక ఖనిజాల కమిటీలో సభ్యునిగా నియమించారు. కీలక ఖనిజాల అన్వేషణ, అధ్యయనం, భవిష్యత్ అవసరాల అంచనా, వ్యూహాత్మక ప్రణాళికల విషయంలో సింగరేణి సంస్థ చురుకుదనం, ముందడుగు చూపినందువల్లే ఈ ప్రాధాన్యత లభించినట్లు భావిస్తున్నారు. దేశ కీలక ఖనిజ ప్రణాళికలను వేగవంతం చేయడంలో, స్వదేశీ వనరుల అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాల సాధనలో సింగరేణి పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ నియామకం సంస్థ ప్రతిష్టను మరింత పెంచనుంది.

## గ్రామాల్లో పర్యటించిన మిషన్ భగీరథ అధికారులు.



**జన్నారం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రోజున మిషన్ భగీరథ అధికారులు పర్యటించారు. మండలంలోని సోనాపూర్ తండా,బంగారు తండా, కలమడుగు గ్రామపంచాయతీ లోని గోండు గూడ గ్రామాల్లో మిషన్ భగీరథ సూపరిండెంట్ ఇంజనీర్ రవీందర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశంలు పర్యటించి మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా అందుతున్నదా లేదా అని పరిశీలించారు. నీటి సరఫరాలో అంతరాయాలు, పైప్ లైన్ లో లీకేజ్ వంటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరించేలా చూస్తామని అన్నారు. మిషన్ భగీరథ తాగునీటి గురించి అవగాహన కల్పించి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు.వశ్రీ వెంట ఏఈఈ నందన వర్మ ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు

**జన్నారం,నవంబర్20(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల మున్నూరు కాపు సంఘం నాయకులు గురువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, మురుగు కాల్వల నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందచేశారు. అలాగే మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి స్థలం కావాలని కోరడంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం తహసిల్దారును కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు లెక్కల మల్లయ్య, నాసాని శ్రీనివాస్, కస్తూరి భూమయ్య, అనుముల శ్రీనివాస్, బొడ్డు రామన్న, భూతం శ్రీనివాస్,అప్పాల జలపతి, పూజారి నరసయ్య, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.



## సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలి

### - ధృవపత్రాల జారీ వేగవంతం చేయాలంటూ ఆర్టీఐ సభ్యుల వినతి




**కాగజ్ నగర్ టౌన్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** కాగజ్‌నగర్ మండలంలో కుల, నివాస, ఆదాయం వంటి ప్రభుత్వ ధృవపత్రాల జారీకి ఆలస్యం అవుతున్నందున విద్యార్థులు, ఉద్యోగార్థులు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీఐ మండల సభ్యులు తహశీల్దార్ మధుకర్‌కు గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ కాగజ్‌నగర్ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆర్టీఐ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉండేలా తహశీల్దార్ కార్యాలయంలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, ధృవపత్రాల కోసం అవసరమైన పత్రాలు, ఫీజులు, సమయాలు, అధికారుల వివరాలు వంటి అంశాలను స్పష్టంగా ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, ధృవపత్రాల జారీ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు అప్లికేషన్ స్థితిని ప్రజలు సులభంగా తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి సాధారణ ప్రజలకు సేవలు సకాలంలో అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన తహసిల్దార్ మధుకర్, ధృవపత్రాల జారీ ప్రక్రియను సమీక్షించి వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫీల్డ్ వెరిఫికేషన్, అప్లికేషన్ పరిశీలన, సిబ్బందితో సమన్వయం వంటి అంశాల్లో మెరుగుదల చేపడతామని అలాగే ప్రజలకు ఉపయోగపడే విధమైన పూర్తి సమాచార బోర్డ్లను అతి త్వరలోనే ఏర్పాట్లు చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సముద్రాల దామోదర్, కోశాధికారి మద్దెల సురేష్, ప్రచార కార్యదర్శి ఆకాష్ పాల్గొన్నారు.

## డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగ్

### - జనవరి నుండి సెప్టెంబర్ నెలల వరకు క్రైమ్ రివ్యూ మీటింగ్







**నిర్మల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నేర పరిస్థితులు, కేసుల విచారణ పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళా శిశు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ వంటి ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు.ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల హాజరై జిల్లా నేర గణాంకాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తుల పురోగతి మరియు నేర నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల వివరాలను సమర్పించారు. డీజీపీ జిల్లాల వారీగా పనితీరును పరిశీలించి, దర్యాప్తుల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల మాట్లాడుతూ ముధోల్ మరియు బాసర ప్రాంతాల్లో కూడా రాత్రి పెట్రోలింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజల భద్రతే మా ప్రాధాన్యం అని పేర్కొంటూ, ఎలాంటి నేరాలకు తావులేకుండా నిర్మల్ పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలను అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగులో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్, ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.

## జిల్లా కలెక్టర్‌కు ఘన స్వాగతం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) :** ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 18వ తేదీన జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "జల సంచయ్ - జన భాగీదారి" అవార్డును స్వీకరించి గురువారం కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు కార్యాలయం ప్రధాన గేటు వద్ద అధికారులు పూలమాలలు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. పలువురు అధికారులు కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి జల అవార్డుల్లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల విభాగంలో నిర్మల్ జిల్లా రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. జిల్లాకు కోటి రూపాయల రివార్డు లభించడం విశేషమని తెలిపారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పని చేసి, జిల్లాకు మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో పాటు అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.





## ఖేలో ఇండియా ఎంపిక పోటీల గోడప్రతులను విడుదల చేసిన జిల్లా కలెక్టర్






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) :** అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేపటి నుంచి జిల్లాలో నిర్వహించబోయే బాలికల అండర్ 14, అండర్ 16 ఖేలో ఇండియా ఖేలో ఇండియా జిల్లా స్థాయి ఎంపిక పోటీలు రేపటి నుంచి నిర్వహించనున్నారు. ఈ ఎంపిక పోటీలకు సంబంధించి గోడప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం తన ఛాంబర్లో విడుదల చేశారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థుల్లో నైపుణ్యాలు దాగి ఉన్నాయని, ఇటువంటి పోటీల ద్వారా వాటిని వెలికి తీయాలని అన్నారు. ఎంపిక పోటీలు పగడ్బందీగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ ఎంపిక పోటీల్లో అధిక సంఖ్యలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్యాముల్, ఎస్జిఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, గిరిప్రసాద్, తదితరులు ఉన్నారు.

## వార్త ప్రచురణకు అధికారుల స్పందన

### - ప్రమాదకర మూలమలుపు తొలగింపు - ప్రజల విజ్ఞప్తికి స్పందించిన అధికారులు



**జైపూర్: నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామం సింగరేణి విద్యుత్ ప్లాంట్ చిన్న గేటు సమీపంలోని మూలమలుపు స్థానికులకు గత కొంతకాలంగా భయానకంగా మారింది. రహదారి పక్కన పొదలు అతి వేగంగా పెరిగి, రెండు వైపులా వచ్చే వాహనాలు ఒకదానికొకటి కనిపించని స్థితి ఏర్పడింది,ముఖ్యంగా ఉద్యోగుల బస్సులు, ద్విచక్ర వాహనదారులు ఈ మలుపు వద్ద ప్రయాణిస్తున్నప్పుడు ఎటు వైపునుంచి వాహనం వస్తుందో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి.ఇటీవల ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయపడటం,మరో రెండు చిన్న ప్రమాదాల్లో కూడా పలువురు స్వల్ప గాయాలతో బయటపడటం జరిగిన ఘటనలపై స్థానిక పత్రికలో వార్తలు ప్రచురించడంతో సంబంధిత శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజల ఆవేదనను గమనించిన మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ గౌడ్, గ్రామ కార్యదర్శి పావని కలిసి వెంటనే స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర చర్యగా రహదారి ఒడ్డున ఉన్న దట్టమైన చెట్ల పొదలను తొలగించడానికి పనివర్గం దిగి రావడంతో కొన్ని గంటల్లోనే మలుపు వద్ద దృశ్యమానత మెరుగుపడి, రహదారి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకున్నారు.దానితో పాటు(ఆర్, బి)ఏ ఈ ఈ అధికారి శైలెందర్ స్పందించి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పొదలను తొలగిస్తామని అన్నారు, పెద్ద చెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు,దీనితో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదకర పరిస్థితి పరిష్కారమవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేయాలి

- కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలి
- వడ్లు 17 తేమ శాతం ఉంటే వెంటనే కొనుగోలు చేయాలి
- గత సీజన్లో ఇచ్చిన వడ్లను త్వరగా మిల్లింగ్ చేసి ఎఫ్సిఐకి ధాన్యం అప్పగించాలి
- ఇందిరా మహిళా శక్తి చీరను ప్రతి పేద మహిళకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులకు ఆదేశం







**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఇబ్బందులు కల్పించకుండా కొనుగోలు చేసి డబ్బులు త్వరగా అందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. గురువారం ఉదయం వనపర్తి జిల్లా ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి వరి కొనుగోలు పై ఐ.కే.పి., సహకార సంఘం కొనుగోలు కేంద్రాల యజమానులు, రైస్ మిల్లర్లు, ఎపియం లతో సమీక్ష నిర్వహించారు. రైతులు వడ్లు కొనుగోలు కేంద్రానికి వడ్లు తెచ్చినప్పుడు 17 శాతం తేమ శాతం, తాలు, మట్టి లేకుండా చూసుకొని తూకం చేసి అక్కడే రైతుకు రషీదు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అలా జరగడం లేదని, రైతులు రైస్ మిల్లు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు నుండి వడ్లు కొన్న వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు రసీదు ఇవ్వాలనీ, ట్యాబ్ ఎంట్రీ చేయకుండా వడ్లు లారీ ఎక్కించవద్దని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు రానున్న దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను తరలించడానికి 350 లారీలు అవసరం అవుతాయి, కానీ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పూర్తి స్థాయిలో లారీలు పెట్టకపోవడం వల్ల, రైస్ మిల్లులో వడ్లు సకాలంలో దించుకోకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంచి పైన 2 శాతం, తేమ పైన మరో రెండు శాతం అదనంగా తూకం తీసుకుంటున్న మిల్లర్లు మిల్లుకు వచ్చిన ధాన్యం నుండి ఒక్క కిలో కూడా తరుగు తీయడానికి వీలు లేదని హెచ్చరించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక ప్రభుత్వ అధికారిని నియమించాలని, అదేవిధంగా కొనుగోలు కేంద్రానికి ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సమస్య ఎక్కడ వచ్చిన తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 2020-21 నుండి మిల్లర్లు దాదాపు 400 కోట్ల రూపాయల ధాన్యం ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉందని, వాటిని వెంటనే అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. ధాన్యం ఇవ్వని మిల్లుల పై రెవెన్యూ రికవరి యాక్టు ప్రయోగించాలని సూచించారు. మిల్లర్లు తమ సూపర్వైజర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకే వెళ్లి తేమ శాతం చూసుకోవాలని, రైతులకు తేమ పేరుతో ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వివరిస్తూ వనపర్తి జిల్లాలో వానకాలం వరి ధాన్యం దాదాపు 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యిందని, అందులో నుంచి దాదాపు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలో మొత్తం 396 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేసి ఇప్పటి వరకు 330 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. కొల్లాపూర్ ప్రాంతంలో వరి కోతలు ఆలస్యంగా ప్రారంభంచినందున మిగిలిన కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 33 వేల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగిందని ఇందులో ఇప్పటివరకు 18 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ట్యాబ్ లో ఎంట్రీ చేసినట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో మొత్తం 173 రైస్ మిల్లులు ఉండగా ఈ సంవత్సరం 81 మిల్లులకు ధాన్యం కేటాయించేందుకు అనుమతించడం జరిగిందన్నారు. మిగిలిన మిల్లులు సకాలంలో ధాన్యం అప్పగించనందున ధాన్యం కేటాయించడంలేదని, 39 మిల్లులపై కేసులు సైతం నమోదు చేసినట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. మిల్లుకు ధాన్యం కేటాయించాలంటే ముందుగా కనీసం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని కానీ ఇప్పటివరకు కేవలం 46 మిల్లులు మాత్రమే బ్యాంకు గ్యారంటీ ఇచ్చినట్లు చెప్పారు. స్పందించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మిగతా రాష్ట్రాల్లో మిల్లర్లు వంద శాతం బ్యాంకు గ్యారంటీ ఇస్తున్నారని, ఇక్కడ కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని మిల్లర్లను ప్రశ్నించారు. వెంటనే మిల్లర్లు అందరూ బ్యాంక్ గ్యారంటీ ఇచ్చి ధాన్యం దించుకోవాలి, ఇతర జిల్లాకు ధాన్యం వెళ్లకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలో కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు వారం రోజుల నుంచి కొనుగోలు కేంద్రం నుండి తరలించడం లేదని రైతులు తన దృష్టికి తెచ్చారని, కొనుగోలు చేసిన దొడ్డు వడ్లు యుద్ధప్రాతిపదికన మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తేమ కొలిచే యంత్రాలలో వ్యత్యాసాలు ఉన్నాయని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా అవసరమైతే ఒకే రకమైన తేమ కొలిచే యంత్రాలు కొని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు, మిల్లర్లకు అందజేసి వారి నుండి డబ్బులు వసూలు చేసుకోవాలని కలెక్టర్ ను సూచించారు. ఇందిరమ్మ చీరలను 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు అందించాలి ఇందిరా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రజా ప్రభుత్వం 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి పేద మహిళకు ఒక ఇందిరమ్మ చీరను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మండలాల వారిగా షెడ్యూలు చేసుకొని ప్రజా ప్రతినిధులను భాగస్వాములు చేస్తూ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా అధికారులు, రైస్ మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ఎపీఎం లు, ఎ ఈ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు, వికలాంగులకు కూచుకుళ్ళ ఫౌండేషన్ బాసట

- డాక్టర్ కూచుకుళ్ళ సరిత




**నాగర్ కర్నూల్ (టౌన్): నవంబర్ 20 ప్రజాజ్యోతి** విద్యార్థులకు-వికలాంగులకు కూచుకుళ్ళఫౌండేషన్ బాసటగా ఉంటుందని డా.కూచుకుళ్ళ సరిత రెడ్డి అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూచుకుళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సుమారుగా 100 గ్రీన్ బోర్డులు మరియు వికలాంగులకు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సతీమణి కూచుకుళ్ళ సరిత పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్.సరిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థిని-విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే కూచుకుళ్ళ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని భవిష్యత్తులో కూడా ఇంకా ఎన్నో సామాజిక కార్యక్రమాలు మా ఫౌండేషన్ తరపున చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఈనెల 23న, సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు

- సాయి సమితి కన్వీనర్ హకీమ్ విశ్వప్రసాద్



**నాగర్ కర్నూల్ (టౌన్) : నవంబర్ 20 ప్రజా జ్యోతి** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని సత్యసాయి బాబ మందిరంలో ఈ నెల 23న, (ఆదివారం) సత్య సాయిబాబా శత జయంతి దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సాయి సేవాసమితి కన్వీనర్ హాకిం విశ్వ ప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న,(ఆదివారం)సత్య సాయి మందిరంలో తెల్లవారు జామున 5:00 గంటలకు ఓంకారం సుప్రభాత సేవలు,భక్తులచే మహా నగర సంకీర్తన,రుద్రం,వేదమంత్రోచరణాల మధ్య బాబా వారికి విశేష ద్రవ్యాలతో సామూహిక అభిషేకాలు, మధ్యాహ్నం 12:30 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో రోగి సహాయకులకు మరియు పట్టణవాసులకు సామూహిక అన్నప్రసాద పంపిణీ (నారాయణ సేవ),పేద రోగులకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం,సా : 6 గంటలకు సాయి మందిరంలో వేద పారాయణం,ప్రత్యేక భజనలు,బాల వికాస్ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు కేక్ కటింగ్,డోలారోహణం,మహా మంగళ హారతి, విభూతి,తీర్థ ప్రసాదాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలోని సత్యసాయి అన్ని విభాగాల బాధ్యులు,భక్తులు,మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన కోరారు.

## మంచాల బాలయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లంపూర్ సురేందర్ రావు



**కొల్లాపూర్ నవంబర్ 20 ప్రజాజ్యోతి** ఎన్మన బెట్ల గ్రామానికి చెందిన మంచాల బాలయ్య తండ్రి మంచాల రాముడు కొంతకాలం అనారోగ్య సమస్యతో బాధపడుతూ బాలయ్య గురువారం రోజు మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అలంపూర్ సురేందర్ రావు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. కుటుంబ సభ్యులకు 10000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి బీఆర్ఎస్ పార్టీ తరఫున. ఆకుటుంబానికి ఏ కష్టం వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఆదుకోవడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మంచాల బాలయ్య కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లగుసాని గోవింద్ గౌడ్ , మాలే భాస్కర్ గౌడ్. బేవిని ధర్మయ్య. అనుకలి కృష్ణయ్య,మంచాల పెద్ద వెంకటయ్య. కోల సాయికుమార్, పాశం రామకృష్ణ, మీసాల కురుమయ్య,బోయ పవన్ కుమార్, బాలస్వామి, ఆటో రాముడు, పరశురాముడు, శ్రీరాములు గౌడ్, హైద్రోలి తదితరులు పాల్గొన్నారు.

# మధుర స్మృతుల బాల్యం మరపులేనిది

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు








**గద్వాల నవంబర్ 20(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రతి ఒక్కరి జీవితంలో బాల్య దశ మరపురాని మధురస్మృతులతో సంతోషాన్ని కలిగిస్తుందని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా, శిశు,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో వారం పాటు నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు వేడుకలు గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ చదువుకోవడం బాలల హక్కు అని,బడి మానేసిన పిల్లలందరినీ పాఠశాలలో చదువుకునేలా విద్యార్థులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రపంచంలో నేడు చాలా చోట్ల కొంతమంది చిన్న పిల్లలు రకరకాల వేధింపులకు గురవుతున్నారని,బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న మొదట తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. చిన్నపిల్లల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉందని,ఎలాంటి కల్మషం లేకుండా నిస్వార్థంగా జీవించే వాళ్ళు ఎప్పటికీ సంతోషంగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, కళా ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సునంద, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి,జిల్లా ప్రొబిషన్ అధికారి పరుశురాం, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ సహదేవుడు, సభ్యురాలు శైలజ, జువైనల్ జస్టిస్ బోర్డ్ సభ్యురాలు గ్రేసీ, డిసిపిఓ నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

- అధికారులు ప్రతీ రోజు కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలి
- ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుకు రసీదు ఇవ్వాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి జూపల్లి




**కొల్లాపూర్ నవంబర్ 20 ప్రజా జ్యోతి** ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. కుడికిల్ల, నార్లాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను మంత్రి ఆదేశించారు నిబంధనల ప్రకారం తేమ శాతం ఉంటే నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వెంటనే కొనుగోళ్లు చేయాలని అధికారులకు చెప్పారు. సంబంధిత అధికారులు ప్రతీ రోజు సెంటర్లను పరిశీలిస్తూఎక్కడ జాప్యం చేయకుండా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని రైతుల అకౌంట్లోకి డబ్బులు జమ అయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ధాన్యాన్ని విక్రయించిన వెంటనే రైతులకు రసీదు ఇవ్వాలని ధాన్యం కొనుగోలు తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఎలాంటి సమస్యలున్నా నిర్వాహకులు, అధికారులు బాధ్యత వహించాలి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు అందుబాటులో ఉండాలి రైతులందరూ తమ ధాన్యాన్ని దళారులకు కాకుండా కొనుగోలు కేంద్రాల్లోనే క్రయవిక్రయాలు చేరే విధంగా రైతులకు ఏర్పాట్లు అధికారులు చేయాలని సూచనలు ఇచ్చారు. ధాన్యాన్ని కాటా వేసే అందుబాటులో 50 కిలోల బస్తాకు కిలో ఉన్నారా తరుగు లెక్కల తీస్తూ ఉన్నారు అని ఆరోపణలు ఉన్నాయి దాని వలన రైతులు నష్టపోతున్నారు మీరు అలాంటి ప్రయోగాలు ఉపయోగిస్తే తక్షణమే ఉద్యోగ బాధ్యత విధుల నుంచి తొలగిస్తానని మంత్రి అధికారులను హెచ్చరించారు. రైతులు ఎండనక వాననక పంటలు పండించే మార్కెట్కు తీసుకు వచ్చిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి వారి అకౌంట్లో డబ్బులు జమ అయ్యే విధంగా రైతులకు సహకరించాలి అధికారులు అని సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో అధికార బృందం మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దు

- ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలి
- లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ రామ్ ఆర్య



**నాగర్ కర్నూల్: నవంబర్ 20 ప్రజాజ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం గురించి అవగాహన కల్పించడానికి లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య హాజరై బాలల హక్కుల గురించి వివరిస్తూ బాలబాలికలందరూ తప్పనిసరిగా పాఠశాలకువచ్చి చదువుకోవాలని బాల బాలికలు ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని,ఫోన్లో వచ్చిన మెసేజ్లకు,వీడియోలను ఇతరులకు ఫార్వర్డ్ చేయడం,వాటికి తిరిగి రిప్లై ఇవ్వడం చేయరాదని,మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలని ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని అమ్మాయిలు తమకు ఏమైన సమస్యలు ఉన్నా షీ-టీం కు గాని,చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 కు గాని సమాచారం ఇవ్వాలని ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనిల్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ

### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి





భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్ ని అడిషనల్ కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్లో పిల్లలకు పోషకాహారం అందిస్తున్న తీరు అడిగి తెలుసుకున్నారు. ఎగ్స్ నాణ్యత పరిశీలించారు. హాస్టల్ ఆవరణను పరిశుభ్రతను తనిఖీ చేసినారు. హాస్టల్ వార్డెన్‌తో మాట్లాడుతూ పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని నాణ్యమైన ఎగ్స్ మాత్రమే పిల్లలకు ఉడకబెట్టి అందించాలని హాస్టల్ ఆవరణ కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. వారి వెంట ఎంపీడీవో ఏ.రవీంద్రనాథ్ తదితరులు ఉన్నారు.

## తై బజార్ కాంట్రాక్టర్ అక్రమ వసూలు

### మటన్, చికెన్ విక్రయాలపై అధికారుల పర్యవేక్షణ కరువు



పరకాల, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) : భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజులు నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కు కూరగాయల మార్కెట్ ని పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పరకాల తై బజార్ (కూరగాయల మార్కెట్) కాంట్రాక్టర్ 2025-26 సంవత్సరానికి పరకాల మున్సిపాలిటీ వద్ద టెండర్ పొంది నిబంధనలకు విరుద్ధంగా 50 రూపాయలు మరియు బయట దిగుమతి వాహనాలపై 100 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారు. మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూలు చేస్తున్న కాంట్రాక్టర్ పై తక్షణమే చర్య తీసుకోవాలని వారి కాంట్రాక్టు రద్దుచేసి తిరిగి టెండర్ నిర్వహించాలని, మటన్, చికెన్ షాప్ ల వారు ఇష్టానుసారంగా అనారోగ్యానికి గురైన మేకలు, గొర్రెల, కోళ్ల మాంసాన్ని విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని దీనిపై పరకాల మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ నామమాత్రంగా ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని పరకాల ప్రజలకు నాణ్యమైన మాంసం అందేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, నాయకులు కుక్కల విజయ్ కుమార్, మిడిదొడ్డి నరేష్, దార్న సునీల్ కుమార్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దసలి పట్టు పురుగుల పెంపక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### – పంట నష్టపోయిన ప్రతి కుటుంబానికి 50,000 నష్టపరిహారం చెల్లించాలి – బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డీ



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డీ నెత్రుత్వంలో మహాదేవపూర్ పట్టు పరిశ్రమ శాఖ సాగుచేస్తున్నటువంటి పట్టు పురుగుల పెంపక దారులు నష్ట పోయిన తోటలను బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన సుమారు 100 కుటుంబలు దసలి పట్టు పురుగుల పెంపకం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారాని గత నెలలో కురిసిన వర్షలకు,వాతావరణ మార్పుల కారణంగా వైరస్ వ్యాప్తి చెంది, కాయ పొసే దశలో చనిపోవడం జరిగిందని దసలి పంటపై ఆధారపడి జీవించే వీళ్ళు ఆర్థికంగా కుటుంబానికి లక్ష నుండి 2 లక్షల వరకు నష్ట పోయారని ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలకి 50,000 చొప్పున నష్ట పరిహారం అందిచలని ఆయన అన్నారు.అలాగే పట్టు పరిశ్రమ శాఖలో ఉన్నటువంటి 500 పైగా ఉద్యోగలను పట్టు పురుగుల పెంపకం దారుల కుటుంబాల పిల్లలకు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్, మండల ప్రధాన కార్యదర్శులు, బల్ల శ్రావణ్ కుమార్, లింగంపల్లి వంశీ,కోశాధికారి ఉదారి పూర్ణచందర్, బీజేపీ మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, చాగర్ల రవీందర్,దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్, రాకేష్,దసలి పట్టు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కబడ్డీ టీ షర్ట్స్ బహు కరణ బిల్లా సుధీర్ రెడ్డి




రాయపర్తి నవంబర్ 20, ప్రజాజ్యోతి : ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా డ్రెస్ కోడ్ ఉండాలనే ఉద్దేశంతో కబడ్డీ ఆటగాళ్లకు టీ షర్ట్ లను అందిస్తున్నట్లు జిల్లా శివాని రెడ్డి ట్రస్ట్ చైర్ పర్సన్ ,టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోగాదె ప్రవీణ్ రెడి ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు జడ్పీ హెచ్ ఎస్ రాయపర్తి అధ్యక్షతన మరియు బిల్లా సుధీర్ రెడ్డి సౌజన్యంతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకులకు కబడ్డీ టి షర్ట్స్ బహుకరించారు. వారి దయా హృదయానికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ బిల్లా శివాని చారిటబుల్ ట్రస్ట్ రాయపర్తి ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, పిల్లలంటే తనకు చాలా ఇష్టమని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న కనుక నేటి బాలలు రేపటి పౌరులు అని తెలుపుతూ మంచి పౌరులుగా ఎదగాలని చెప్పారు. ఇంకా పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ అవకాశము ఇచ్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తికి మరియు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డికి మరియు కొమ్ము శ్రీనివాస్ పిడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఆకుల సురేందర్ రావు, నయీమ్, గారే బిక్షపతి మచ్చ రమేష్, బొమ్మెర కళ్యాణ్, అప్రోజు, తదితరులుపాల్గొన్నారు. అనంతరం బిల్లా సుధీర్ రెడ్డి 15,000 రూపాయల విలువగల కబడ్డీ టీ షర్ట్స్ బాలబాలికలకు అందజేశారు.




## మానవత్వం చాటుకున్న కాఫెడ్, డాన్ బోస్కో స్వచ్ఛంద సంస్థలు

### – నాలుగు వందల కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ – ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు

వెంకటాపురం, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) : కాఫెడ్,డాన్ బోస్కో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వెంకటాపురం, వాజేడు మండలాల్లోని వరద ముంపుకు గురైన 400 బాధిత కుటుంబాలకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా నిత్యవసర సరుకులు,దుప్పట్లు తదితర వస్తువులు పంపిణీ చేశారు. గురువారం వెంకటాపురం మండలంలోని కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆఫీస్ ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ మారుమూల గ్రామాల్లో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల ఆదివాసి గ్రామాలలో అంగన్వాడి, పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆదివాసి పిల్లల చదువులు మెరుగుపడే విధంగా చూడాలని,దానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.అదేవిధంగా గిరిజనుల విద్యార్థుల చదువులు మధ్యలో ఆగిపోకుండా కొనసాగించడానికి పాటుపడినట్లయితే ఆదివాసుల అభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారని అన్నారు.వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు మాట్లాడుతూ..కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ చేసే కార్యక్రమాల ద్వారా మారుమూల గ్రామాలలోని ప్రజలకు సహాయ సహకారాలందుతున్నాయని కొనియాడారు.సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ.. గిరిజన గ్రామాలలోని ప్రజలు భావితరాల భవిష్యత్తు కోసం వారి పిల్లలను బాగా చదివించాలని,అలాగే వారి ఆచారాలు,సాంప్రదాయాలు,పండగలు మరిచిపోకుండా వాటిని క్రమబద్ధంగా జరుపుకోని వాటి యొక్క ఉనికిని చాటుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ దాలియా,పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెం సాయి కృష్ణ,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు,మీసేవ నిర్వాహకులు బిఆర్ఎస్ నాయకులు చిడెం రవి,వెంకటాపురం సిఐ ముత్యం రమేష్,ఎస్సై తిరుపతిరెడ్డి,కాఫీడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్లు,కోఆర్డినేటర్లు,ఆనిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.





## అన్ని రంగాలలో మహిళలు రాణించాలి – ఎస్ఐ హేమ

చిట్యాల(ప్రజాజ్యోతి) నవంబర్ 20 : మహిళలు ఝాన్సీ లక్ష్మీబాయి ని ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఏబీవీపీ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్సై 2 హేమ మాట్లాడుతూ సోషల్ మీడియాకు, గంజాయి బెట్టింగ్ యాప్స్‌లకు దూరంగా ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను చేెందించడం కోసం చదువు తోపాటు క్రిడలలో ముందుంటు సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అన్నారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజకుమార్ నగర కార్యదర్శి అజయ్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ రవీందర్ నాయకులు సాయి శశివర్ధన్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నాన్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (నవంబర్ 20) : పిపిసి ఇంచార్జిలు తప్పనిసరిగా నాన్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తెచ్చే వరికుప్పల తేమశాతాన్ని ప్రతిరోజూ ఖచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. 17% తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నిబస్తాలు కేటాయించి, ఎలాంటి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ఏ విధమైన జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి,అందులో వివరాలను రోజువారీగా స్పష్టంగా ప్రదర్శించాలన్నారు.రోజు కేంద్రానికి వచ్చిన రైతుల సంఖ్య, సేకరించిన అంచనా ధాన్యం పరిమాణం,17% తేమ శాతం వచ్చిన రైతుల సంఖ్య ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం వివరాలు,రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు నోటీస్ బోర్డులో ఉంచాలన్నారు. రోజువారీ తేమశాతం నమోదు రిజిస్టర్ క్రమ పద్ధతిగా నిర్వహించాలని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం సూచించిన ప్రొఫార్మాలకు అనుగుణంగా రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు.రైతు కేంద్రానికి వచ్చిన తేదీ,వచ్చిన రోజు తేమ శాతం,17% తేమ శాతం వచ్చిన తేదీ,రైతుకు ఇవ్వబడిన గన్నిబస్తాల సంఖ్య,రైతు బ్యాంక్ ఖాతా వివరాలు,మిల్లులకు ధాన్యం తరలించిన తేదీ, సంబంధిత వివరాలు రైతులకు జారీ చేసిన సీరియల్ నంబర్ల ప్రకారం ధాన్యం కొనుగోలు జరగాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆయన సూచించారు. కోత జరుగుతున్న పొలాలలో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. కోత సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, యంత్రాల వినియోగంపై సమీక్ష నిర్వహించారు.మండల, జిల్లా స్థాయి సమావేశాల్లో జారీ చేసిన మార్గదర్శకాలు, సూచనలను హార్వెస్టర్ యజమానులు, ఆపరేటర్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా,వేగవంతంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్లు,అగ్రికల్చర్ ఆఫీసర్లు, అలాగే డిసిఓ సిబ్బంది ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, తహసీల్దార్ సునీత, సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ నర్సింగారవు, పిఏసిఎస్ సి ఈ ఓ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ కమిటీ పదవీకాలం పొడిగింపు

పరకాల, నవంబర్ 19, (ప్రజాజ్యోతి) : పరకాల పిఏసిఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీ పదవీకాలాన్ని హనుమకొండ జిల్లా సహకార అధికారి పొడిగించారు. మాజీ మేనేజింగ్ కమిటీ సభ్యులు సవాలు చేసిన నేపథ్యంలో హైకోర్టు జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వుల ప్రకారం కమిటీ ఎన్నికలు జరిగే వరకు లేదా ప్రభుత్వం తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు కొనసాగనుంది. తెలంగాణ కోఆపరేటివ్ సొసైటీస్ చట్టం 21 ఏ ఏ కింద అనర్హులైన వారికి ఈ పొడిగింపు వర్తించదు. పర్సన్ ఇన్‌చార్జ్ కమిటీలో గుండెబోయిన నాగయ్య (చైర్మన్), చందుపట్ల రాజేందర్ రెడ్డి( వైస్ చైర్మన్), పంచగిరి శ్రీనివాస్, పిట్ట రమేష్, చెరుపెల్లి సునిత మొత్తం 13 మంది సభ్యులు ఉన్నారు.

## ఇందిరా గాంధీ జయంతి

### – హనుమకొండలో ఘన నివాళులు





హన్మకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19, (ప్రజాజ్యోతి) : భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హనుమకొండ డీసీసీ భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఇందిరా గాంధీ దేశ రాజకీయాల్లో ధైర్యానికి ప్రతీక. సాధారణ ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసిన ఉక్కు మహిళా" అని కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం కఠిన నిర్ణయాలు తీసుకున్న నాయకత్వం దేశానికి మార్గదర్శకమైందన్నారు. బీజేపీ మత విద్వేషను రెచ్చగొడుతోందని, బి ఆర్ ఎస్ కూడా ప్రాంతీయత పేరిట ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని విమర్శించారు.కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళతో పాటు కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి నిజమైన వరం

### – వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20, (ప్రజాజ్యోతి) : హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 11 మందికి రూ. 6 లక్షల 25 వేల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి నిజమైన వరమని చెప్పారు. ఎన్నో వేలాది పేద-మధ్యతరగతి కుటుంబాలకు ఈ సహాయనిధి అండగా నిలుస్తోందని వివరించారు. అరులైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని సూచించారు. అరులైన ప్రతి లబ్ధిదారునికి సీఎం సహాయము అందేలా కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసినందుకు ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



పరకాల, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం దుంపిల్లపల్లి గ్రామంలో బొచ్చు మొగిలి బుధవారం మృతిచెందగా గురువారం దుంపిల్లళ్లపల్లి గ్రామంలో బొచ్చు మొగిలి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్-చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్-చైర్మన్ మారపెల్లి బుజ్జన్న, నాయకులు బొచ్చు భాస్కర్, దుప్పటి బాబురావు, మంద నరేష్, బొజ్జం సాయి, మడికొండ అమర్నాథ్, మిత్రులు బొచ్చు వినయ్, బొచ్చు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు సవాల్‌ను స్వీకరించిన పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

### – గన్‌మెన్ లేకుండా హనుమకొండ బస్టాండ్‌లో హల్ చల్





హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 20, (ప్రజాజ్యోతి) : బీఆర్ఎస్ నాయకులు విసిరిన సవాల్‌ను స్వీకరించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గన్‌మెన్ లేకుండా నేడు హనుమకొండ బస్టాండ్‌కు చేరుకుని చిరు వ్యాపారులను పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు.బీఆర్ఎస్ నేతలు తనపై చేస్తున్న విమర్శలు, గన్‌మెన్ లేకుండా బస్టాండుకు రావాలన్న సవాలు హాస్యాస్పదమని నాయిని అన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు కూడా ప్రజాక్షేత్రంలోనే తిరిగానని, హంగు ఆర్భాటాలు తన స్వభావం కాదని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ నేత రాజయ్య విమర్శలపై దాడి చేసిన ఆయన, గతంలో లబ్ధిదారులపై డబ్బులు వసూలు చేసి కాలయాపన చేసినవారే ఇప్పుడు నైతికతలపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌కు బానిసలా వ్యవహరిస్తున్నారని కూడా ఎద్దేవా చేశారు. సవాల్‌కు ప్రత్యక్ష సమాధానంగా ప్రజల్లోకి వెళ్లి వారితో మాట్లాడటం తన పనితనం అని ఎమ్మెల్యే నాయిని తెలిపారు.

## రామసాని రామూర్తి కుటుంబ సభ్యులను పరామర్శి 50కేజీల బియ్యం నూనె క్యాన్లను పంపిణీ

### – పరపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి నవంబర్ 20 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో గురువారం నిరుపేద కుటుంబనికి చెందిన గోగుల ఎల్లమ్మ మనుమడు రామసాని రామ్మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గారే నర్సయ్య ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఐత జంపి స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు తెరల యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు ఎద్దు రమేష్, కొండా యాకయ్య, రాజరాపు రాజు, చిర్ర శ్రీనివాస్, కనుకుట్ల కొమురయ్య, రసాల రామ్మూర్తి, నరబోయిన సంపత్, కనుకుట్ల సంతోష్, మద్దుల సారయ్య, అంజి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సారు.. మా బురద వీధిని జర చూడండి

### డ్రైనేజీ లేమితో రోడ్డుపై నిల్వనీరు.. గ్రామం/కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు

తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి): డ్రైనేజీ వ్యవస్థ లేమి వల్ల వీధిపై నిల్వ నీరు తో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ముత్యాలమ్మ గుడి ప్రధాన వీధి పూర్తిగా బురదమయంగా మారి రోజువారీ జీవనాన్ని సాహసయాత్రలా మార్చేసింది. సంవత్సరాలుగా రోడ్డు పనులు పట్టించుకోకపోవడంతో వర్షం పడితే ఒక బాధ అయితే... వర్షాలు లేకున్నా చుట్టుపక్కల నివాస గృహాల నుంచి వచ్చే డ్రైనేజీ నీటితో ఈ



వీధిలో నడవడం సాధ్యంకాని పరిస్థితి

ఏర్పడుతోంది. పిల్లలు, వృద్ధులు, మహిళలు ఈ బురదలో జారిపడుతూ గాయపడే పరిస్థితులు పునరావృతమవుతుంటాయి. స్థానికులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు పదేపదే ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "సారు%ొ% మా బురద వీధిని కూడా ఒకసారి చూడండి. చిన్నపాటి వర్షానికే ఇక్కడ ఇలా ఉంటే, పెద్ద వర్షాల్లో ఎలా ఉ ంటుందో ఊహించుకోలేము," అని ప్రజలు విన్నవిస్తున్నారు. వీధి పక్కనున్న డ్రైనేజీ సరిగా లేకపోవడం, రోడ్డు పాడు కావడం వల్ల నీరు నిల్వై బురదగా మారుతోంది. వాహనాలు జారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. పాఠశాలకు వెళ్లే చిన్నారులు, రోజువారీ కూలీలు, రోగులను ఆసుపత్రికి తీసుకువెళ్లేవారికి ఈ బురద రోడ్డు ప్రధాన అడ్డంకిగా మారింది. అధికారులు తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టి, డ్రైనేజీ వ్యవస్థను సరిచేసి, నివాసులకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరుతున్నారు.



## ముసాయిదా ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఇవ్వాలి

### వెంపటి గ్రామంలో ఓట్ల ముసాయిదా జాబితా ప్రదర్శన

తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పోరుకు రంగం సిద్ధమవుతున్నట్లు గ్రామాల్లో వాతావరణ కనిపిస్తుంది. ఎన్నికల సన్నహాల్లో నిమగ్నమైన



అధికార యంత్రాంగం పంచాయతీల వారీగా గ్రామాల్లో ఎన్నికల ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తున్నారు. అందులో భాగంగా గురువారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఓటర్ల ముసాయిదా జాబితాను గ్రామ కార్యదర్శి వీరేందర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలోని ఓటర్ల జాబితాపై గ్రామస్తులకు ఏమైనా అభ్యంతరాలు సలహాలు ఉంటే ఇవ్వాలని కోరారు. గ్రామంలో 12 వార్డులకు గాను 3492 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1744, మహిళలు 1748 మంది ఓటర్లు ఉన్నట్టు తెలిపారు.

## మృతుడి పార్థివదేహానికి పూలమాలలు అర్పించిన ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో మరణించిన వయ్య నర్సయ్య పార్థివ దేహానికి ఎమ్మెల్యే మందుల సామెల్ గురువారం నివాళు లర్పించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే ముందుగా పార్థివ దేహంపై



పూలమాల ఉంచి శ్రద్ధాంజలి అర్పించారు. అనంతరం నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని సానుభూతి వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే వ్యక్తిగతంగా రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ...ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి పక్కన నిలవడం మన నైతిక బాధ్యత అన్నారు.ఎమ్మెల్యే స్పందన పై గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మాజీ ఎంపిటిసి చింతకుంట్ల బాబు, జిల్లా నాయకులు సుంకరీ జనార్ధన్, దాసరి శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్,మాజీ సర్పంచ్ భాస్కర్, సుధాకర్,నగేష్, వీరన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి,నవంబర్ 20(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వాహనాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 102 జిల్లా కోఆర్డినేటర్



ఇమామ్ పాషా అన్నారు.మండలంలోని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల 102 అంబులెన్స్ ను గురువారం ఆయన తనిఖీ చేశారు.అంబులెన్స్ లోని పరికరాలు,రికార్డులను పరిశీలించి,సిబ్బంది సేవలను విస్తృతంగా అందించాలని సూచించారు.గర్భిణీలు అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని,ప్రజలకు సేవలు అందించడానికి 102 నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాద వితరణ

అనంతగిరి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో తెలంగాణా శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ నలభైఐదవ (45) రోజు సుమారుగా 210 మందికి పైగా స్వాములు బిక్ష స్వీకరించినారు. గురువారం అన్నదాతలుగా చెరువు మాధవరం వాస్తవ్యులు అనురాగ్ కాలేజీ ఎ ఓ ప్రసాద్ మనువరాలు కోరుపోలు మిహిర జన్మదినం సందర్భంగా వ్యవహరించినారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి వాసు గురుస్వామి,ఆశీర్వాదం, లక్ష్మయ్య, బ్రహ్మం, కిరణ్,బానోతు ప్రసాద్ స్వామి,పి.నరసింహారావు ఐతనబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



## టీ స్టాల్‌లో కూర్చొని సామాన్యుడిలా టీ తాగిన ఎమ్మెల్యే

తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉ న్న ఒక చిన్న టీ స్టాల్‌లో గురువారం ఉ దయం జరిగిన ఒక సంఘటన స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామెల్ ఎటువంటి ప్రత్యేక ఏర్పాట్లు లేకుండా, తన సెక్యూరిటీ, కాన్వాయ్‌కి దూరంగా సాధారణ పౌరుడిలా టీ స్టాల్ వద్ద కూర్చొని టీ తాగారు.ఆ స్టాల్ కు వచ్చిన ఎమ్మెల్యేను చూసి అక్కడున్న ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. కొద్ది సేపటి తర్వాత ప్రజలు ఆయనతో మాట్లాడుతూ.. తమ సమస్యలను తెలియజేశారు. ఎమ్మెల్యే ఎంతో అందుబాటులో మాట్లాడటంతో అక్కడి వాతావరణం మరింత ఉత్సాహంగా మారింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలతో దగ్గరగా ఉండటమే నా ధ్యేయం. వారి నిజమైన సమస్యలు, కష్టాలు ఇలాంటి చిన్న ప్రదేశాల్లో కూర్చొని విని తెలుసుకోవచ్చని



తెలిపారు.స్టాల్ యజమాని మాట్లాడుతూ...ఎప్పుడూ పెద్ద నాయకులు ఇక్కడికి రారు. ఎమ్మెల్యే వ చ్చి టీ తాగడం మా స్టాల్‌కు గౌరవం అని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సంఘటనతో ఎమ్మెల్యే సామాన్య ప్రజలతో కలిసిమెలిసి ఉండాలనే తత్వం మరోసారి ప్రతి ఫలించిందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆలేరు నుండి ధర్నాకు బయలుదేరుతున్న చేనేత కార్మికులు


ఆలేరు నవంబర్ 20, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే ధర్నాకు ఆలేరు నుండి బయలుదేరిన చేనేత కార్మిక సంఘం నాయకులు కళాకారులు ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ. కేంద్ర, ,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయంటూ విమర్శించారు. ఎన్నో నైపుణ్యంతో, ప్రతిభతో ప్రపంచస్థాయి ప్రశంసలు అందుకున్న చేనేత కార్మికులు పాలకుల వైఫల్యాల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సహకార వ్యవస్థ కుప్పకూలిపోవడం, నేసిన బట్టలు అమ్మకాలు లేకుండా పోవడం, నిరంతరం పనిచేసినా పూట గడవక అప్పుల పాలై ఆత్మహత్యల దాక వెళ్లే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. చేనేత పరిశ్రమ పూర్తిగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆలేరు చేనేత కార్మికులకు పనికల్పించే విధంగా సహకార సంఘాలను పునరుద్ధరించడంతో పాటు వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న



భరోసా అమలు చేయాలని, నేతన్న బీమా, త్రిఫ్ట్ పథకాల చెల్లింపులు జాప్యం లేకుండా ఉండాలని డిమాండ్ చేశారు.చేనేత సమాజ సమస్యలకు ప్రభుత్వం స్పందించేలా ఈరోజు కమిషనర్ కార్యాలయం ముట్టడిలో పాల్గొని నిరసనను బలపరచాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలేరు చేనేత కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గట్టు రాజు మెరుగు శ్రీధర్ నాయకులు చెన్న రాజేశ్ బేతి ఉప్పలయ్య బేతి శ్రీనివాస్ బండ లక్ష్మీనారాయణ చింతకింది మార్కండేయ మహేశ్వరం ఆంజనేయులు పాము మార్కండేయ బిరు శ్రీనివాస్ చింతకింది సిద్దులు ఏల చంద్రమౌళి వెంకటేష్ అమృతం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతూ అధిక ఆదాయం పొందవచ్చు

కోదాడ రూరల్,నవంబర్ 20, (ప్రజా జ్యోతి):




ఆయిల పామ్ సాగుతో అధిక ఆదాయం పొంద వచ్చని కోదాడ డివిజన్ కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, డివిజన్ ప్రాంతీయ ఉద్యాన అధికారిని పి అనితలు అన్నారు. గురువారం మండలంలోని తోగర్రాయి గ్రామం లో పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఆయిల్ పామ్ సాగుపైనా రైతు అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు ప్రభుత్వం తరపున సబ్సిడీ అందజేస్తున్నట్లు చెప్పారు. డ్రిప్ పరికరాలు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం, బీసీ, చిన్న, సన్నకారు రైతులకు 90శాతం, ఓసీ రైతులకు 80శాతం రాయితీ వస్తుందన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంట వేసిన తరువాత అంతర పంటల సాగు, ఎరువుల నిమిత్తం ఎక రాకు రూ.4,200 చొప్పున నాలుగేళ్ల పాటు అందజేయనున్నట్లు వివరించారు. ఒక్కసారి నాటితే పంట దిగుబడి 3వ సంవత్సరం నుంచి మొదలై 30 ఏళ్ల పాటు ప్రతినెలా ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అన్నారు. రూ.200 విలువ గల మొక్కల ను కేవలం రూ.20 లకే ఒక్కో ఆయిల్ పామ్ మొక్కను రైతులకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వ ర్యంలో సంబంధిత కంపెనీ తొ బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుదని తెలి పారు. నీటి వసతి ఉన్న రైతులు ముందుకు వచ్చి ఆయిల్ ఫామ్ పంటను వేయాలన్నారు. ప్రతి ప్రాథమిక సహకార సంఘానికి 100 ఎకరాల నిర్దేశ లక్ష్యం ఉందని దాన్ని సాధించేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ పీఏ సీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,సి ఈ ఓ మంద వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అవినాష్, ఉద్యాన విస్తరణ అధికారి రంగు ముత్యం రాజు, పతంజలి ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ లు ప్రభాకర్, రమాదేవి,క్షేత్ర సహాయకులు ఎం నరేష్, బి లక్ష్మణ్ వీరబాబూ తదితరులు పాల్గొన్నారు..




## డైవర్షన్ కోసమే కేటీఆర్ పై కేసులు: తాటికొండ సీతయ్య

### ఫార్ములా కేసు ను గవర్నర్.. సిబిఐ కి అనుమతి ఇవ్వడం ప్రభుత్వ కుట్రలో భాగం

తుంగతుర్తి, నవంబర్ 20,(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హస్తం పార్టీ కుట్రలకు తెరలేపుతున్నదని బీఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మండిపడ్డారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను ఇతర దేశాలకు విస్తరించాలనే సదుద్దేశంతో ఈ ఫార్ములా రేస్ ను హైదరాబాదులో అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చి పెట్టే విధంగా గత ప్రభుత్వంలో ఒక ఐటి మినిస్టర్ గా తన బాధ్యతలను నిర్వర్తించారని



అన్నారు. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పని ఎలాగైనా కేటీఆర్ ను అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేయాలనే కుట్ర కోణంతో గవర్నర్ చేత సిబిఐ కు పట్టి కేసును అప్పజెప్పారని అన్నారు.పాలన చేతకాక బీఆర్ఎస్ ముఖ్య నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రేవంత్ అబద్ధాల అలవాటు మార్చుకోవడం లేదన్నారు. నిన్నటి వరకు కాళేశ్వరం సహా అనేక విషయాలపై అబద్ధాలు మాట్లాడారు. ఇప్పుడు ఫార్ములా ఈ రేస్ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారు. దేశంలోనే ఫార్ములా ఈ కార్ రేస్ జరిగింది హైదరాబాద్‌లోనే. ఫార్ములా ఈ కార్ రేస్ వల్ల రాష్ట్రానికి రూ. 700 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు. గవర్నర్ ఇచ్చిన అనుమతి ని వెనక్కి తీసుకోవాలని అన్ని డిమాండ్ చేశారు.

## అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ కు ఎంపికైన నిహారిక

అనంతగిరి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి): అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ మండలానికి చెందిన



గొండ్రియల హైస్కూల్ విద్యార్థి ని జి నిహారిక ఎంపికైనట్లు మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన నిహారిక ఉమ్మడి జిల్లాలో నిర్వహించిన పోటీల్లో సూర్యాపేట జిల్లా బాలికల జట్టులో ఉత్తమ ప్రదర్శన కనబరిచి నవంబర్ నెల 26,28 తేదీ న రాష్ట్రస్థాయి జూనియర్ వాలీబాల్ టోర్నమెంట్కు ఎంపికవ్వడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థినికి నిహారికను పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో నిహారిక జాతీయస్థాయిలో రాణించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని కాంక్షించారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదానం..

కోదాడ రూరల్, నవంబర్ 20 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామం సాయి మందిరంలో దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు



ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ లు అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాతలు నలపాటి నరసింహారావు శేషారత్నం, బట్టు రమణ శారద దంపతులు అన్నదాతలుగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేవాలయ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగాని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ , పూర్ణ, శ్యాం,నలపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి




కమ్మర్‌పల్లి, నవంబర్ 20, ప్రజా జ్యోతి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సన్నాహక ప్రక్రియను పొరపాట్లకు తావులేకుండా పక్కాగా పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. కమ్మర్పల్లి తహసిల్దార్ కార్యాలయాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందితో ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియ అమలు, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం కోసం చేపట్టిన చర్యలపై సమీక్ష జరిపారు. 2002 ఓటరు జాబితాతో ప్రస్తుత 2025 ఓటరు జాబితాను సరిపోల్చుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత నమూనాలో వివరాలు రూపొందించారా అని పరిశీలించారు. నిర్దిష్ట గడువు లోపు ఎస్.ఐ.ఆర్ సన్నాహక ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, భూభారతి, గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఇంకనూ ఏవైనా అర్జీలు పెండింగ్ లో ఉంటే, వాటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆయా మాడ్యూల్స్ లో వచ్చిన దరఖాస్తులు ఎన్ని, సాదాబైనామా అర్జీలలో ఎన్ని ఆమోదం పొందాయి, ఎన్ని దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి, పీ.ఓ.టీ భూములకు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి అర్హులైన వారు ఉన్నట్లు గుర్తిస్తే, అలాంటి వారికి తగిన న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. చిన్నచిన్న కారణాల వల్ల దరఖాస్తులను రిజెక్ట్ చేయకూడదని, క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన జరిపి అర్హులుగా నిర్ధారణ అయిన వారి దరఖాస్తులను ఆమోదించాలన్నారు. ఒకవేళ దరఖాస్తులను తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని అన్నారు ఎంఆర్ ఓ ప్రసాద్, ఎంపీడీఓ రాజ శ్రీనివాస్, ఆర్ ఐ శరత్‌లు ఉన్నారు.

## 108 అంబులెన్స్‌ని తనిఖీ చేసిన జిల్లా ప్రోగ్రాం మేనేజర్




కమ్మర్ పల్లి నవంబర్ 20,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండల కేంద్రంలో అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించే 108 అంబులెన్స్ ను 108కి సంబంధించిన ఉన్నత అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ,నిర్మల్ జిల్లా ల ప్రోగ్రాం మేనేజర్ రామలింగేశ్వర రెడ్డి గారు రికార్డులు తనిఖీ చేశారు,వాహనంలో ఉన్న మందులు,వైద్య పరికరాలు వాటియొక్క స్థితిగతులు కనుక్కున్నారు,వాటి యొక్క నిల్వలు చూసి రికార్డులు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన అత్యవసర పరిస్థితుల్లో అత్యవసర సేవలు అందించేందుకు సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని,గర్భిణులను ప్రసవ సమయంలో ఆసుపత్రికి అంబులెన్స్ లొనే తరలించేలా క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందితో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్నాలు పొందాలని సిబ్బందికి సూచించారు,అలాగే రికార్డులు పరిశీలించి సిబ్బంది పనితీరును అభినందించారు. సిబ్బంది ఈఎంటి విజయ్ కుమార్,,పైలట్ శ్రీనివాస్ ఉన్నారు

## ప్రజాజ్యోతి కథనానికి స్పందన







ఎడపల్లి నవంబర్ 20 (ప్రజాజ్యోతి) ప్రజాజ్యోతి పత్రికలో ప్రచురితమైన “అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేవారే లేరా?” శీర్షికతో వచ్చిన కథనంపై పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. బోధన్, ఎడపల్లి ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా నిరోధానికి ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేసి రాత్రి పూట అదనపు పెట్రోలింగ్ నిర్వహించి కఠిన తనిఖీలు చేపట్టి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నటువంటి వాహనాలను ఎడపల్లి పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఇటీవలి రోజులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న పలువురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసినట్లు ఎడపల్లి పోలీసులు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా నడిపే ఆటోలకు, ట్రాక్టర్లకు కేసులు నమోదు చేసి, సంబంధిత వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. అక్రమ రవాణాపై నియంత్రణకి ప్రజల సహకారం అత్యంత ముఖ్యం అని అనుమానాస్పదంగా కనిపించే ఇసుక రవాణాపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. అందిన ప్రతి ఫిర్యాదుపై చర్య తీసుకుంటామన్నారు. ఈ చర్యలు ఇలాగే కొనసాగి అక్రమ ఇసుక రవాణా అడ్డుకట్ట పడుతుందా లేక ఒక్క రోజుకే పరిమితమై యధారాజ తథా ప్రజా అన్నట్టు అక్రమ ఇసుక రవాణా ఏరులై పారుతుందా వేచి చూడాలి మరి.

## మాలల రణబేరి మహాసభను విజయవంతం చేయండి




ఇందల్వాయి, నవంబరు 20( ప్రజా జ్యోతి) హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో ఈ నెల 23 న జరిగే మాలల రణబేరి మహాసభ ను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చొక్కా౦ దేవి దాస్ పిలుపు నిచ్చారు. గురువారం ఇందలవాయి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అనంతరం మాలల రణబేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపారికల్ డేటా లేకుండా కులాల వారిగా చేసిన ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టిన విధంగా చేవెళ్ల డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాలని, ఎస్సీల జనాభా కనుకునంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని పెంచి దళితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చొక్కా %శీ% దేవి దాస్, ఉపాధ్యక్షుడు గంగాధర్, జాయింట్ సెక్రటరీ గంగాధర్, నాంది వినయ్ కుమార్,రూరల్ ఇంచార్జ్ తలారి సాయన్న, పాశం కుమార్, ఇందలవాయి అధ్యక్షులు నీరడి గంగాధర్, పాశం దీపక్ డిచ్పల్లి అధ్యక్షులు కాంతారావు, ధర్పల్లి అధ్యక్షులు లక్పతి, గౌరవ అధ్యక్షులు చెక్ పవర్ సాయన్న, పాశం నర్సింలు, నాయకులు అసది సాయన్న, బొక్క గంగాధర్, ఎడ్ల రాజేశ్వర్, నిరది రాజన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోస్ట్ కార్డుల ఉద్యమం




కమ్మర్ పల్లి నవంబర్ 20,ప్రజా జ్యోతి దేశాయ్ బ్రదర్స్ యాజమాన్యం కార్మికులను చేస్తున్న ఆర్థిక దోపిడీ కి వ్యతిరేకంగా పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టినట్లు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ నిజామాబాదు రూరల్ కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ వెల్లడించారు. కమ్మర్ పల్లి మండలంలో గురువారం నాడు కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్నా దేశాయి బ్రదర్స్ దోపిడీని అరికట్టాలనీ దేశాయి బ్రదర్స్ బీడీకార్మికుల తో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక శ్రమ దోపిడీ చేస్తూ ఒక్క కార్మికురాలు వద్ద ఒక 1000 బీడీలకు పది రూపాయల చొప్పున సుమారుగా 70 వేల మంది కార్మికుల పొట్ట కొడుతూ కోట్ల డబ్బులను దేశాయి కంపెనీ యాజమాన్యం దండుకుంటున్నారన్నారు. చట్ట వ్యతిరేకంగా కనీస వేతనాల చట్టాన్ని ఉల్లంఘిస్తూ, కనీస వేతనాల ఒప్పందని కాలరాస్తూ బీడీ కార్మికులను దోచుకోవడం సిగ్గుచేటు అన్నారు. లేబర్ అధికారుల ముందు వేతనాల ఒప్పందం అమలు పై సంతకం చేసి దొడ్డిదారిన టేకేదారులను మధ్యవర్తులుగా పెట్టుకొని పది రూపాయలు చొప్పున ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. టేకదారు కార్మికుల పక్షాన నిలబడాల్సింది పోయి యజమానియానికె వత్తాసు పలకడం పనికిమాలిన తనమన్నారు. ఇది తగదన్నట్లు పిటారా పేరుతో నాసిరకం తినుబండారాలను ఎలాంటి లైసెన్సులు లేకుండా దొడ్డిదారి నా కార్మికులకు అంటగడతు అటు ప్రభుత్వాన్ని ఇటు కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. అనుమతి లేకుండా కార్మికులకు బలవంతన అంటగడుతున్నారన్నారు. వేయి భీడీలకు సరిపోయే నాణ్యమైన ఆకు, దారము, తంబాకు ఇవ్వకుండా కార్మికులను నిండా ఉంచుతున్నారన్నారు. దేశాయి బ్రదర్స్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## పాకాల గ్రామంలో మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క








నిజాంబాద్ రూరల్: నవంబర్, 20 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పాకాల గ్రామానికి చెందిన ఎవరెస్టు విజేత మాలవత్ పూర్ణ తండ్రి దేవిదాస్ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలుసుకున్న పంచాయతీరాజ్ శాఖ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ ధనసరి అనసూయ (సీతక్క) గురువారం పాకాల గ్రామాన్ని సందర్శించి పూర్ణ కుటుంబాన్ని పరామర్శించారు. పూర్ణ తండ్రి మరణం పట్ల మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేస్తూ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పూర్ణను, ఆమె కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి మనోబలాన్ని నూరిపోశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ“చిన్న మారుమూల గ్రామం నుంచి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి తెలంగాణ రాష్ట్రానికి, నిజామాబాద్ జిల్లాకు అపార గౌరవం తీసుకొచ్చింది ఈ ట్రైబల్ బిడ్డ మాలవత్ పూర్ణ. ఇలాంటి గొప్ప కూతురు తండ్రిని కోల్పోవడం చాలా బాధాకరం. వారి కుటుంబానికి మా ప్రభుత్వ తరఫున పూర్తి సానుభూతి తెలుపుతున్నాం” అని చెప్పారు. అలాగే ఆమె పేర్కొంటూ “పూర్ణకు రావలసిన కొంతమంది బెనిఫిట్స్ ఇంకా అందలేదనే విషయం ఇప్పుడే తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీతో కలిసి పూర్ణకు రావాల్సిన అన్ని ప్రయోజనాలు త్వరగా అందేలా చూస్తాం” అని హామీ ఇచ్చారు. గ్రామస్థులను ఉద్దేశించి మంత్రి సీతక్క,“పూర్ణలాంటి గొప్ప ప్రతిభకు మీరంతా తోబుట్టువుల్లా అండగా ఉండాలి. ఆమె కుటుంబానికి మద్దతుగా నిలబడి ధైర్యం చెప్పాలి” అని సూచించారు మాలవత్ పూర్ణ ప్రతిభ తెలంగాణకే కాదు దేశానికే గర్వకారణమని, ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్ణకు అండగా ఉంటుందని మంత్రి స్పష్టంచేశారు. బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ మాలావత్ పూర్ణ గ్రామంగా దీన్ని తీర్చిదిద్దాలని మంత్రికి వివరించారు. కొండాపూర్ నుండి తూంపల్లి పాకాల మీదుగా చీమను పెల్లి వరకు రోడ్డు నిర్మించాలని మంత్రికి సమస్యను విన్నవించారు. పాకాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు 100 ఇవ్వాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రితో మాట్లాడి వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఎ సి పి రాజ వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొల్ల ఎర్రన్న, జిల్లా యువ నాయకుడు ఉమ్మాజి నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేగం సాయన్న, మండల బంజారా సేవా సంఘం అధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్, సొసైటీ చైర్మన్ చెల్లం గంగాధర్, వైస్ చైర్మన్ లు నర్సయ్య, మామిడి రాములు, మాజీ జడ్పిటిసి మాన్సింగ్ నాయక్, ధర్పల్లి, డిచ్పల్లి మండల అధ్యక్షులు చిన్న బాలరాజ్, అమృతాపూర్ గంగాధర్, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న, నీరేటి శ్రీధర్, ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాకాల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి బీసీ జేఏసీ రిలే నిరాహార దీక్ష..

### – 42% రిజర్వేషన్ సాధించే ఉద్యమ పోరాటంలో పిడికిలి బిగించిన బీసీలు







ధర్పల్లి: నవంబర్: 20 (ప్రజాజ్యోతి) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రములోని గాంధి చౌక్ లో బీసి,ఎస్సీ, ఎస్టీ,కులాల రిలే నిరాహార దీక్ష ధర్పల్లి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ లక్ష్మీ నారాయణ,వైస్ చైర్మెన్ బొబ్బిలి నర్సయ్య, అంబ దాస్, జేఏసీ సభ్యులు నాగరాజ్, కిషన్, గుట్ట గంగాధర్, ప్రమోద్, మురళి, హైమద్ సంగీభవం తెలపడానికి ధర్పల్లి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ రిలే నిరాహారదీక్షలో నిజామాబాద్ జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... బీసీ లు సంగటితంగా కండి బీసీ ఉద్యమాన్ని గ్రామా స్థాయినుండి రాష్ట్ర వ్యాప్తంగా ముందుకు తీసుకువెళ్లాలని తెలంగాణ రాష్ట్ర సాధనలో రిలే నిరాహార దీక్ష నిర్వహించిన మొదటి మండలంగా ధర్పల్లి మండలాం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. అంతం కాదు ఆరంభం ధర్పల్లి గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని వివిధ గ్రామాల బీసీ జేఏసీ లు రిలే నిరాహార దీక్షలు చేపట్టేలా బీసీ లు కార్యాచరణ తో వెళ్లాలని అన్నారు. మీరెంతో మీకంతే మేమెంతో మాకంత మీరు మాకిచ్చేది ఏందీ మాకు మేమే సాధించుకుంటామని అన్నారు. ధర్పల్లి మండల బి సి జేఏసీ కన్వీనర్ సంబేటి సుమన్ మాట్లాడుతూ... ధర్పల్లి మండలంలో బీసీ జేఏసీ తరపున బీసీ 42 శాతం రిజర్వేషన్ల సాధన కేవలం స్థానిక ఎన్నికలలోనే కాకుండా చట్ట సభల్లో విద్యా, ఉద్యోగ, రాజకీయంగా రాజ్యాధికారం సాధించేవరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. బీసీ 42% రిజర్వేషన్ సాధనలో బీసీ లు బీసీ జేఏసీ ఉద్యమాలకు ముందుండి బీసీ ల ఐక్యతను చూపెట్టి కేంద్ర రాష్ట్రాలు 42% రిజర్వేషన్ చట్టసభల్లో అమలుపరిచేలా కృషిచేయాలనీ అన్నారు. అదేవిధంగా ఏ ఉద్యమమైన ఒక్కరితో మొదలై మహా సముద్రంగా ప్రళయంల మారుతుందని అన్నారు. న్యాయబద్ధమైన బీసీ రిజర్వేషన్ ల హక్కుల సాధనకై ఉద్యమ వీరులు గలం విప్పాలని పిలుపినిచ్చారు. అత్యధిక జనాభా కలిగిన బీసీలు అన్నీ రకాలుగా వెనుకబడి ఉన్నారని ఇకనైనా బానిస బ్రతుకులు మాని రాజ్యాధికారం కోసం ఎగబడాలని అన్నారు. వడ్డించే వాడు మన వాడైతే ఎక్కడ ఉన్న కడుపు నిండా భోజనం లభిస్తుందని అన్నారు. అనంతరం జేఏసీ కో కన్వీనర్ చెలిమేల నర్సయ్య, సిపిఎం ఎల్ న్యూడెమోక్రసి భీంగల్ ఏరియా ప్రధాన కార్యదర్శి బాలయ్య మాట్లాడుతూ...బీసీ కులాలలో బడుగు బలహీన వర్గాలు వెనుకబడిన తరగతుల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రంలో కోకోల్లలుగా ఉన్నాయని,ఆంధ్ర రాష్ట్రం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మలిదశ ఉద్యమాలు ఆనాడు చేపట్టి ,ఎందరో మహనీయుల బలిదానాల వల్ల ఆహుతి అయిన మహానుభావులలో అత్యధికంగా బీసీ కులాల వెనుకబడిన వర్గాల నుండి పోరాడి తెచ్చుకున్న తెలంగాణను ఇకనైనా తీర్చి దిద్దుకుందామన్నరు. ఈ బానిస సంకెళ్ళ బ్రతుకులు అని, బిసి కులాల బడుగు బలహీన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవచేసుకుని రానున్న స్థానిక ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తే బీసీ,ఎస్సీ,ఎస్టి, కుల వర్గాలకు రాజకీయ రీత్యా ఉద్యోగాల రీత్యా అభివృద్ధి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పడాలని,రిలే నిరాహార దీక్ష చేపట్టామని అన్నారు. దీక్షలో భాగంగా ప్రభుత్వాలను వేడుకున్నారు. నిరాహార దీక్షలో ధర్పల్లి మండల కన్వీనర్ సంబేటి సుమన్,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గంగాధర్ సురేందర్,చెలిమెల నవీన్,శ్రీనివాస్ గౌడ్,కటికే శంఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### – జిల్లా కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ నాయకులు



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 20. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరిండెంట్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో గతంలో మంత్రిగా ఉన్న మహమ్మద్ షబ్బీర్ అలీ జర్నలిస్టులకు కామారెడ్డి శివారులోని సర్వే నెంబర్ 527 లో ఇళ్ల స్థలాలకై పట్టాలు మంజూరు చేశారన్నారు. ఆ తర్వాత 2014 లో ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి స్థలాన్ని జర్నలిస్టులకు ఎలాంటి సమాచారం లేకుండానే స్వాధీనం చేసుకొని కలెక్టర్



సముదాయ భవనాలను నిర్మించారన్నారు. అనంతరం జర్నలిస్టులకు వేరే ప్రదేశంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలిపి, ఏళ్లు గడిచినా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో నైనా జర్నలిస్టుల సమస్యలైన ఇళ్ల స్థలాల పట్టాలు, నూతన అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ తరపున మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరుతున్నామని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మోహన్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ దశరథం, ఈసీ మెంబర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులకు చిన్న చూపు చూడడం తగదు

– తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమ కారులకు తన మేనిఫెస్టోలో పెట్టిన 250 గజాల స్థలము, పెన్షన్ వెంటనే అమలు చేయాలి

– ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలి

– ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు



**జహీరాబాద్, నవంబర్ 20( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమావేశం గౌరవనీయులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిలమర్తి రవి ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు అందరు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రకటించిన 250 గజాల స్థలము పెన్షన్, విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో ప్రాధాన్యత కల్పించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పి.రాములు నేత మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు బిచ్చగాళ్లు కాదు ఈ రాష్ట్రాన్ని సాధించిన యజమానులు అడుక్కోవడం మానేసి ఈ రాష్ట్రంలో ఎక్కడ మిగులు భూమి ఉన్న ఆ భూమిలో ఐదు ఎకరాల భూమి పట్టణాలలో నివాస స్థలము మరియు స్వాతంత్ర సమరయోధుల మాలే ప్రత్యేక పెంచను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్ట వంతులని తెలంగాణ రాష్ట్ర ప్రజలు మూడు ఉద్యమాలు చూసినారని రెండు స్వతంత్ర ఉద్యమాలు ఒకటి స్వతంత్ర రాష్ట్ర ఉద్యమం ఆనాడు స్వతంత్ర సంఘు గ్రామంలో స్వాతంత్ర సమరయోధులకు ఆనాడు రాజకీయాలలో ప్రత్యేక స్థానం ఉండేదని అన్నారు దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత పార్లమెంటులో స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్న వారు 80 శాతం మంది పార్లమెంట్ సభ్యులుగా ఉండే వారని ప్రస్తుతం మన తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులు 10% కూడా లేకపోవడం బాధాకరం శోచనీయాంశమని అన్నారు. రాబోయే రోజులలో ఉద్యమకారులు పెద్ద ఎత్తున ఏకమై అస్సాం ఘన పరిషత్ వలే ఈ రాష్ట్రాన్ని సాధించుటలో ప్రత్యేక స్థానాన్ని సంతరించుకున్న నా ఉస్మానియా విద్యార్థి నాయకులు ఈ రాష్ట్ర రాజకీయాలను ప్రభా వితం చేయాలి. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం ఉస్మానియా విద్యార్థులకు అంకితం అని అన్నారు. ఈ రాష్ట్రం కోసం అనేకమంది అనేక రకాల పోరాటం చేసి సాధించి వాళ్ల ప్రాణాలను ధనమును సమయాన్ని వారందరి పై వారందరిసంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి ఉద్యమ నాయకులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

## కోకో ఆటలో స్టేట్ లెవెల్స్‌కు ఎంపికైన అందోల్ విద్యార్థి బన్నీ

– జోనల్ లెవెల్స్(బోయిన్‌పల్లి)లో ఉత్తమ ప్రదర్శనతో స్టేట్ లెవెల్స్‌కు ఎంపిక

– హర్షం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయ బృందం



**అందోలు, నవంబర్20, (ప్రజాజ్యోతి):** ఆటలు శారీరక వికాసంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదం చేస్తాయి. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు గుర్తింపుతో పాటు మంచి భవిష్యత్తు కూడా అందిపుచ్చుకోవచ్చు. తన తోటి వారికి మార్గదర్శకంగా నిలబడవచ్చు. ఆ దిశలో తన ప్రయాణం కొనసాగిస్తున్న ఆందోల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు చెందిన ఓ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, కోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి డి. బన్నీ ఇటీవల బోయిన్పల్లి లో జరిగిన జోనల్ లెవెల్స్ కోకో ఆటలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి స్టేట్ లెవెల్స్ కు ఎంపిక అయ్యాడు. 9వ తరగతి చదువుతున్న డి.బన్నీ చదువుతోపాటు ఆటల్లో మెరుగ్గా రాణిస్తున్నాడు. చదువులో తన తోటి వారితో పోటీ పడుతూనే తనకు ఎంతో ఇష్టమైన కోకో ఆటలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 17, 18 తేదీలలో బోయిన్పల్లి లో జరిగిన 'ట్రైబల్ వెల్ఫేర్ జోనల్ లెవెల్స్' కోకో కాంపిటీషన్ లో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి 'ట్రైబల్ వెల్ఫేర్ స్టేట్ లెవెల్స్' పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థి రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం పట్ల పాఠశాల పిడి కృష్ణ సంతోషం వ్యక్తం చేస్తూ.. విద్యార్థి బన్నీ కి ఆటల పట్ల మక్కువ ఎక్కువ. తోటి విద్యార్థులతో పోటీపడి చదువుతూనే ఆటల్లో చురుకుగా పాల్గొంటాడు. కోకో ఆటలో విద్యార్థి బన్నీ అమితాసక్తి కనబరిచేవాడని, బన్నీలో ఉన్న ఆసక్తిని గమనించి కోకో ఆటలో మంచి తర్ఫీదు ఇచ్చినట్లు తెలిపారు. తరచూ వివిధ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆటల పట్ల విద్యార్థికి ఉన్న అమితాసక్తే ఈరోజు రాష్ట్రస్థాయిలో ఎంపిక అయ్యేందుకు దోహదం చేసిందన్నారు. గతంలో బన్నీ 'స్కూల్ గేమ్ ఫెడరేషన్' లో పాల్గొని, జిల్లా స్థాయిలో ఎంపిక అయ్యాడని గుర్తు చేశారు. విద్యార్థి బన్నీ జాతీయ స్థాయిలో రాణించేందుకు అర్హుడని, ఆదిశగా తమ ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థి బన్నీ జోనల్ లెవెల్స్ నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల హెచ్ఎం. దేవిదాసు, ఉపాధ్యాయులు నర్సింగ్, అజీమ్ లు హర్షం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

– రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని





**మెదక్ (ప్రజాజ్యోతి )నవంబర్ 20,** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి,ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికా రులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరా లు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించా లని, ఎలాంటి అవకతవ కలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీల కులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించా లని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలు, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది, ఎన్నికల సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు ఎస్పి మహేందర్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రపంచ మత్స్య దినోత్సవం' సందర్భంగా పల్లె పల్లెన నేడు ముదిరాజ్ జెండా

– ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా ఎగురవేయాలి

– ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ ముదిరాజ్



**అందోలు, నవంబర్20, (ప్రజాజ్యోతి):** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజ్ జాతికి చిహ్నమైన జాతి జెండాను పల్లె పల్లెలో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో నేడు ఎగురవేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో, మండలాల్లో పలు సమావేశాలు ఏర్పాటు చేసి మత్స్యకార దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేయవలసిన ఆవశ్యకతను తెలియజేసినట్లు తెలిపారు. చేపల వేట ఎంతో ధైర్య సాహసాలతో కూడుకున్నదని, కుంటలు, చెరువులు మొదలుకొని సముద్రాల్లో సైతం రాత్రి, పగలుతో సంబంధం లేకుండా తమ వృత్తిలో నిమగ్నమయ్యే మత్స్యకారుల ధైర్య సాహసాలకు గుర్తింపుగా ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 21న 'ప్రపంచ మత్స్య దినోత్సవం' జరుపు కోవడం మత్స్యకారులుగా మనమంతా ఆనందించదగ్గ విషయమని, అందులో భాగంగానే నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ మత్స్యకారులంతా తమ సంఘ ఆవరణలో జాతికి చిహ్నమైన జెండా ఎగరవేయాలని అన్నారు. మత్స్యకారులంతా తమ హక్కులు సాధించుకునేందుకు సంఘటితంగా ఉండి జాతి అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి




**చిన్నకోడూరు నవంబర్20,(ప్రజా జ్యోతి):** జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి క్రమశిక్షణతో కూడిన చదువు ముఖ్యమని ఏఎస్సై వెంకట్ గౌడ్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ జీవితం ఎంతో విలువైనదని మత్తుపదార్థాల భారిన పడి బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దన్నారు. చెడు అలవాట్లతో కలిగే నష్టాలను గురించి వివరిస్తూ మైనర్లు వాహనాలను నడపవద్దని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించటం ప్రతి ఒక్కరిపై బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలే మా ఎజెండా

– సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

– కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ





**సిద్దిపేట అర్బన్, నవంబర్ 20(ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యలే మా ఎజెండా అని సమస్యల పరిష్కారమే మా లక్ష్యమని కాంగ్రెస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని సిద్దిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా నిర్మాణం అయిన ఇందిరమ్మ ఇండ్ల ఫోటో క్యాప్చర్ త్వరగా చేసి లబ్ధిదారులకు డబ్బులు అందేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. అనంతరం ఇండ్లు నిర్మాణం చేస్తున్న మేస్త్రీలతో మాట్లాడి నిర్మాణం నాణ్యత ఉండేలా చూడాలని లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణం చేపట్టి అందించాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఆయా కుల సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. వచ్చిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాస అంజన్న, అర్బన్ మండల అధ్యక్షుడు బిక్షపతి, నాయకులు మల్లేశం, లింగం గౌడ్, నరేష్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ హైమావతి



**నంగునూరు,నవంబర్20 (ప్రజా జ్యోతి):-** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు మండల పరిధిలోని నర్మెట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ కె హైమావతి గురువారం నాడు ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, పప్పు, కాకరకాయ, సాంబారు, గుడ్డు వండినట్లు వంట సిబ్బంది తెలపగా ఆహార పదార్థాలు తనికి చేసి నాణ్యత మెరుగు పరచాలని పప్పులో ఆకుకూరలు వేసి రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ఎదిగే పిల్లలు కావున పౌష్టికాహారం అందించాలని ప్రతిరోజు విద్యార్థులకు నెయ్యి పెట్టాలని స్వయంగా నెయ్యి వడ్డించారు. విద్యాలయంలో 260 గాను 230 మంది విద్యార్థులు హాజరు ప్రకారం వంట సరుకులు అందించినట్లు ఎస్ఓ కలెక్టర్ కి తెలిపారు. కామన్ డైట్ మెనూ పాటించాలని కూరగాయలు దొరకట్లేదని సాకులు చెప్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రిజిస్టర్ లు తనికి చేస్తూ రిజిస్టర్ రాయడంలో జాప్యం చేయవద్దని ప్రిన్సిపల్ నుండి వంట సిబ్బంది వరకు మీ యొక్క విధులు సక్రమంగా నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలకు తరుచు హెల్త్ చెకప్ చెయ్యాలని, హిమోగ్లోబిన్ శాతం చెక్ చెయ్యాలని శాతం తగ్గిన వారికి కొత్త డైట్ లేదా దగ్గరలోని ప్రాంతీయ ఆసుపత్రికి పంపించాలని ఏఎన్ఎం ను ఆదేశించారు.

## పాఠశాలను సందర్శించిన రాష్ట్రస్థాయి పరిశీలకుడు సోమిరెడ్డి



**కొమురవెల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** పాఠశాలల్లో శుభ్రత, ఆహ్లాదకర వాతావరణం మరియు విద్యా నాణ్యతను మెరుగుపర్చడం లక్ష్యంగా రూపొందించిన పాఠశాల 5.0 కార్యక్రమం అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్రస్థాయి పరిశీలకులుగా సోమిరెడ్డి మండలంలోని మర్రిముచల పాఠశాలను సందర్శించారు. పరిశీలన సందర్భంగా పాఠశాలలో ప్రహరీ గోడ లేకపోవడం విద్యార్థుల భద్రతకు ప్రమాదకరమైన అంశమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే విద్యా స్థాయి విషయానికొస్తే, అభ్యసనా భివృద్ధిలో విద్యార్థులు కొంత వెనుకబడి ఉన్నట్లు సూచించారు. అయితే, మిగతా కార్యక్రమాల అమలు, పాఠశాల నిర్వహణపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశీలకుడు చేసిన సూచనలను త్వరితగతిన అమలు చేసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని పాఠశాల సిబ్బంది తెలిపారు.

## మల్కాపూర్ చింతల్ మీసేవను ఆకస్మిక తనిఖీ

తాసిల్దార్ అశోక్



**కొండాపూర్ ప్రజాజ్యోతి** మండల పరిధిలోని మల్కాపూర్ చింతల్ లో వున్నా మీ సేవ కేంద్రాన్ని గురువారం కొండాపూర్ తాసిల్దార్ అశోక్ ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా ఆయన మాట్లాడుతూ మీసేవ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. తహశిల్దార్ కార్యాలయానికి దరఖాస్తులు పంపేటప్పుడు రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయానికి అప్లోడ్ చేసేటప్పుడు ప్రతి పత్రాన్ని స్కాన్ చేసి పంపాలని ఆదేశించారు. వివిధ ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, ముఖ్యంగా జనన మరణ ఆలస్య రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు మొదలైన వాటి కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు అవసరమైన పత్రాలను తీసుకురావడానికి దరఖాస్తుదారులు సౌలభ్యం కోసం బ్యానర్ను ప్రదర్శించాలని సూచించారు.

## చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి

డీయస్ఓ నిత్యానందం గౌడ్





**కొల్చారం ( ప్రజాజ్యోతి) నవంబర్ 20:** రైతు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని డి యస్ ఓ నిత్యానందం గౌడ్ స్పష్టం చేశారు. గురువారం నాడు మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని తేమ శాతం పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం లారీలు వెంట వెంటనే రైస్ మిల్లులో ఖాళీ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం వరస క్రమం బుక్కును పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాల ధాన్యం రైస్ మిల్లులకు పంపించారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగూర్ మనోహర్, డైరెక్టర్ అశోక్ గౌడ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 20:** పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని రాహుల్ రాజ్ గూగుల్ మీట్ ద్వారా అధికారులను ఆదేశించారు. గురువారం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 492 గ్రామ పంచాయతీలకు, 4,220 వార్డులకు ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని మీ సందర్భంగా అధికారులు ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గూగుల్ మీట్లో జెడ్పిసిఓ ఎల్లయ్య, పంచాయతీ అధికారి యాదయ్య, తహాసిల్దారు, ఎంపీడీవోలు ,ఎంపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి



**సిద్దిపేట అర్బన్, నవంబర్ 20(ప్రజాజ్యోతి):-** సిద్దిపేట పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తా వద్ద గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ అన్నారు. గురువారం బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు గుంతలు పడి ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యను కూడా వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. తక్షణమే ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జల తిరుపతి మౌర్య, కొండనోళ్ల నరేష్,పంగ బాబు, వేల్పుల రాజు కనక ప్రసాద్,మైల తిరుపతి, ఎనగందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మహిళా మృతి



**తాండూరు నవంబర్ 20 ప్రజాజ్యోతి :** పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామ శివారులోని ఓ పొలంలో పత్తి తీసేందుకు వెళ్లిన మహిళ సాకిన బేగం పాము కాటుకు గురైంది. గమనించిన తోటి మహిళలు చికిత్స కోసం తాండూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు చికిత్స అందించే క్రమంలో పాము కాటుకు గురైన మహిళ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులకు ఘన సన్మానం

- ఆదర్శ్ నగర్ కట్ట మైసమ్మ ఆలయంలో పెండ్లి రోజు వేడుకలు
- మూడేళ్లుగా అన్నదానం చేస్తున్న ప్రకాష్‌ను అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి





**తాండూరు నవంబర్ 20 ప్రజాజ్యోతి :** తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, నీరజ దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకుని ఆదర్శనగర్ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఘన సన్మానం లభించింది. గురువారం రోజు తాండూరు పట్టణం ఆదర్శనగర్ లో గల శ్రీ కట్ట మైసమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, పురపాలక సంఘం మాజీ కౌన్సిలర్ నీరజ రెడ్డి, అలాగే తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాల్రెడ్డి, నీరజ దంపతులను మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ఇద్దరు దంపతులు అన్యోన్యంగా ఉంటూ ప్రజాసేవలో ఎంతో ఆదర్శవంతంగా కొనసాగుతున్నారని చెప్పారు. అదేవిధంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రకాష్ కుటుంబ సభ్యుల సహకారంతో కట్ట మైసమ్మ తల్లి సన్నిధిలో భక్తులకు మూడేండ్లుగా అన్నదానం చేయడం సంతోషకర మన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పలువురు జర్నలిస్టులు, అభిమానులు భక్తులు పాల్గొన్నారు.

## సరైన సమయంలో టిబి చికిత్స తీసుకుంటే అరికట్టవచ్చు

టీబీ ముక్తా అభియాన్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని సూచించిన Dr బుష్రా.



**కొడంగల్ నవంబర్ 20 ప్రజాజ్యోతి :** సరైన సమయంలో టీబీ చికిత్స తీసుకుంటే టీబీను అరకట్టవచ్చు దానితోపాటు పోషకాహారం కూడా తీసుకుంటే త్వరగా నయం అవుతుందని అలాగే 2 వారాలకు మించి దగ్గు, సాయంత్రం జ్వరం రావడం, ఆకలి మందగించడం, రాత్రి పూట చమటలు పట్టడం మొదలగు లక్షణాలుంటే కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తేమడ్డ పరీక్ష చేయించుకోవాలని అంగడిరాయ చూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్దురాలు Dr భూషరా తెలిపారు. కొడంగల్ మండలం అప్పాయిపల్లి గ్రామంలో గురువారం క్యాంపు నిర్వహించారు.

ఈ క్యాంపులో మొత్తం 123 మందికి పరీక్షించడం జరిగింది అందరికి బీపీ, షుగర్, పరీక్షలతో పాటు 45 మందికి తేమడ పరీక్ష కోసం సాంపిల్స్ సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో Dr నిఖిత, ఎంఎల్‌హెచ్ పి.లక్ష్మి, టీబీ సూపర్ వైజర్ రహత్ అలీ, హెల్త్ అసిస్టెంట్ మధు, సూపర్ వైజర్ సుశీల, ఏఎన్ఎంలు మణెమ్మ, ఆశలు పద్మమ్మ, మంజుల యాదమ్మ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## ఎంజెపి గురుకుల కళాశాలలో విద్యార్థులచే బాలసభ



**కొడంగల్ నవంబర్ 20 ప్రజాజ్యోతి :** జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం కొడంగల్ మండల శివారులోగల మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్సియల్ కళాశాలలో బాల సభ మండల పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క బాల సభను పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించారు. బాల సభలో పిల్లలతో డ్రాయింగ్, క్రీడలు మరియు ఉపన్యాసాలు నిర్వహించి తరువాత గ్రామాలలో బాలల సమస్యలు, వారి అవసరాలకు గ్రామ పంచాయతీలు మరియు ప్రభుత్వాలు చేయవలసిన పనులను తెలుసుకోవడం జరిగిందని తెలుపుతూ బాలలు అందించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపించడం జరుగుతుందని ఈ గ్రామ సభల ద్వారా చిన్న పిల్లల గొంతుక ను కూడా విని వారి సమస్యల పరిష్కారానికి స్థానిక సంస్థల నాయకులకు అధికారులకు మరియు ప్రభుత్వానికి తగిన సమాచారం లభిస్తుందని తెలిపారు. ఇట్టి కాయక్రములో %ఖఆం% జయపాల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు బాలరంగా చారి, రమేష్ కుమార్, కల్పన, లావణ్య, మధు, ఆశప్ప, ఉదయ్ కుమార్, చైతన్య కుమార్ మరియు ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్







**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 20(ప్రజాజ్యోతి) :** ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం అంతర్జాతీయ బాలల హక్కుల, జాతీయ గ్రంథాలయ దినోత్సవాల సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థలో సమావేశ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... మహనీయుల మార్గంలో వారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కొలంబియా యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో పట్టభద్రులయ్యారని, భారత ప్రజలకు మంచి రాజ్యాంగాన్ని రూపొందించారని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు వివిధ భాషల పట్ల పట్టును సాధించుకోవడం వల్ల కొత్త కొత్త విషయాలు తెలుసుకోవడానికి వీలవుతుందని కలెక్టర్ తెలిపారు. చదువుతోపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరు చిన్నప్పటినుండే ప్రతి ఒక్కరూ కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తు తీసుకువస్తుందని, మన తల్లిదండ్రులకు కూడా గౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ మెదలుకోవాలని కలెక్టర్ తెలిపారు. చదువే ఒక ఆయుధంగా మలుచుకొని జీవితాన్ని గొప్పగా తీర్చి దిద్దుకోవాలని కలెక్టర్ సూచించారు. భాష ద్వారానే మన భావాన్ని తెలుపవచ్చని, అందుకే ప్రతి భాష మీద పట్టు సాధించుకోవాలని కలెక్టర్ సూచించారు. మా పెద్దల ద్వారానే నేను కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటును నేర్చుకున్నానని, ప్రతి ఒక్కరు కూడా గ్రంథాలయాలకు వెళ్ళే అలవాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా, అదేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా గ్రంథాలయంలో సౌకర్యాలు కల్పించామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తోడ్పాటు ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా బాలల హక్కులపై ప్రతిజ్ఞ డిడబ్ల్యూఓ కృష్ణవేణి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వ్యాసరచన, రంగోలి, మెహందీ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు, డిపిఆర్ఓ చెన్నమ్మ, గ్రంథాలయ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌ఏఎల్ ఓబీసీ సంఘం ఆవిర్భావదినోత్సవ వేడుకల్లో ఎంపీ ఆర్.కృష్ణయ్య





**బాలానగర్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** హెచ్‌ఏఎల్ (ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 30వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు హెచ్‌ఏఎల్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. దేశంలో ఓబీసీల హక్కులు, రిజర్వేషన్ల అంశంపై డిమాండ్లకు వేదికగా ఈ కార్యక్రమం నిలిచింది. సంఘం అధ్యక్షుడు రవి కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హాజరై, హెచ్‌ఏఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.రామ్మోహన్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**కీలక డిమాండ్లపై దృష్టి :** సభనుద్దేశించి ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీఎస్‌యూ) ఓబీసీలకు 27% రిజర్వేషన్ అమలులోకి వచ్చిన తర్వాత ఓబీసీ సంక్షేమ సంఘాల పాత్ర మరింత కీలకంగా మారిందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం హెచ్‌ఏఎల్ ఓబీసీ సంఘం చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అయితే సంఘం నాయకులు కేవలం హెచ్‌ఏఎల్ ఉద్యోగుల ప్రయోజనాలకే కాకుండా దేశంలోని మొత్తం ఓబీసీ వర్గం సంక్షేమం కోసం పోరాడాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మూడు కీలక డిమాండ్లను ప్రస్తావించారు. ఓబీసీలకు అన్యాయం చేస్తోన్న 'క్రీమీలేయర్' నిబంధనను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతులకు (బీసీ) రిజర్వేషన్లను 42% నికి పెంచాలని, ఈ కార్య సాధనకై అందరూ కలిసికట్టుగా పోరాడాలని కోరారు. ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోటాను పెంచడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తొలి పీఎస్‌యూగా హైదరాబాద్లోని హెచ్‌ఏఎల్ ఏవియానిక్స్ విభాగం నిలిచిందని ఎంపీ కృష్ణయ్య అభినందించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు దాన కర్ణచారి, ఏఐఓబీసీ ఉపాధ్యక్షుడు యు. చిన్నయ్య ముదిరాజ్, యూనియన్ అధ్యక్షుడు వెంకటాద్రి, సలహాదారులు రామచంద్రయ్య, జయేందర్ గౌడ్ సహా పలువురు ముఖ్యులు పాల్గొన్నారు. అలాగే, హెచ్‌ఏఎల్ ఎస్సీ, ఎస్టీ సంఘాల అధ్యక్షులు రమేష్ బాబు, చుడమణ్, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ హాజరై సంఘీభావాన్ని తెలిపారు. ఓబీసీ సంఘం కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, అశోక్, భాగ్యలక్ష్మి, కెవి రవికుమార్, క్రాంతి, నాగరాజు, శాంతి, జోగారావు, భూపాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్ల వెంటనే ప్రారంభించాలి!

– రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలి



**యాలాల్ నవంబర్ 20 ప్రజాజ్యోతి :** వరి కొనుగోళ్ల వెంటనే ప్రారంభించాలని, రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని డిమాండ్ చేస్తూ %ప్రాఆఖ,చజఆఐ% ఆధ్వర్యంలో యాలాల మండల కేంద్రం వరి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా %ప్రాఆఖ% మండల కార్యదర్శి యు. బుగ్గప్ప,%చజఆఐ% జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి. మల్కయ్య లు మాట్లాడుతూ..వరి రైతులు ఆరు మసాల పాటు కష్టపడి పంట పండించిన పంటను కోతల అనంతరం పంట అమ్మాడానికి వస్తే కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవరించడం సరైనది కాదు అన్నారు.ఇప్పటికే గతంలోకురిసిన భారీ వర్షాల మూలంగా పంట దిగుబడి తక్కువ వచ్చి రైతు కష్టంకాలంలో ఉన్న రైతులను వరి కొనుగోలు చేయకుండా గత నెలరోజులుగా కొనుగోలు సెంటర్ల దగ్గర పడుగపులు కస్తున్నారు అని అన్నారు. అదే విదంగా ప్రభుత్వం గత కొన్ని రోజుల క్రితం అట్టహాసంగా వరి కొనుగోలు సెంటర్ లను ప్రారంభించినప్పటి కొనుగోలు చేయడం మాత్రం చేయడం లేదు అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ అధికారులు,స్థానిక శాసన సభ్యులు చొరవ తీసుకొని వరి కొనుగోళ్ల చేసే విదంగా వెంటనే చర్యలు చేపట్టాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.లేనిచో పెద్దఎత్తున రైతులతో కలిసి ఆందోళన చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం విశ్వనాధ్పూర్ మాజీ సర్పంచ్ అశోక్, సాయిలు, నర్సిములు, రత్నప్ప, శ్యాకప్ప, అయ్యప్ప, పకిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ కార్యదర్శి జెట్టి కుసుమ్ కుమార్‌కు ఘన సత్కారం

శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి

**కూకట్‌పల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కార్యదర్శిగా ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులైన సీనియర్ నాయకుడు జెట్టి కుసుమ్ కుమార్‌ను కూకట్ పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జశ్వంత్ రావు (జీజేఆర్) ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన స్వగృహానికి వెళ్లి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేస్తున్న జెట్టి కుసుమ్ కుమార్‌కు జాతీయ స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిశా రాష్ట్ర ఇన్‌చార్జిగా ఆయన తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి సంజీవరావు, మాజీ ఉపాధ్యక్షురాలు రేష్మ, నాయకులు రాజేష్ గౌడ్, మాకదూమ్, రామారావు, జాన్, బాబురావు, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## బౌద్ధనగర్‌లో 1008 దీపాలతో ఘనంగా కార్తీక దీపోత్సవం



**సికింద్రాబాద్, నవంబర్ 20, (ప్రజాజ్యోతి) :** బౌద్ధ నగర్ డివిజన్ న్యూ అశోక్ నగర్ పార్సిగుట్టలోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో, బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె రాష్ట్ర బీజేపీ కార్యదర్శి బండారు విజయలక్ష్మి హాజరై, పవిత్ర కార్తీకమాసంలో 1008 దీపాలతో నిర్వహించిన దీపోత్సవం భక్తి పర్వకంగా సాగిందని పేర్కొన్నారు. ప్రజలందరి సుఖశాంతుల కోసం ప్రార్థించారు. మేకల కీర్తి హర్ష కిరణ్ మాట్లాడుతూ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో మేకల సారంగపాణి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనితతో సహా పలువురు నేతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతనకల్ గ్రామానికి బస్సు సర్వీసులు నడపాలని వినతి

– స్పందించిన డిపో మేనేజర్



**మేడ్చల్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ఎల్లంపేట పట్టణంలోని నూతన్కల్ గ్రామానికి మేడ్చల్ డిపో నుండి బస్సు సర్వీసులను నిలిపివేశారు. ఈనెల 13న గ్రామంలో నైట్ హాల్టింగ్ ఉండే బస్సులో నుండి బ్యాటరీల దొంగతనం జరిగిన కారణంగా అవుట్సోర్సింగ్ డ్రైవర్ ని విధుల్లోంచి తొలగిస్తూ గ్రామానికి బస్ సర్వీసులు నిలిపివేసినట్లు డిపో మేనేజర్ సుధాకర్ తెలిపారు. ఇట్టి విషయంపై పలువురు గ్రామ పెద్దలు స్పందిస్తూ.. బస్సులో నుండి బ్యాటరీలు దొంగతనానికి గురైతే ప్రయాణికుల తప్పేంటి అంటూ డిపో మేనేజర్ కి యధావిధిగా బస్ సర్వీస్ లను కొనసాగించాలని కోరుతూ గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన డిపో మేనేజర్ సుధాకర్ బస్సులు నడుపుతామని కానీ నూతన్ కల్ గ్రామంలో నైట్ హాల్టింగ్ బస్సులు ఉంచము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.సి.ఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి, నూతనకల్ గ్రామ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు చిన్నోళ్ల భాస్కర్, పిఆర్ఎస్ నాయకులు యూనిస్ పాషా, మహేందర్ రెడ్డి,పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను ఇబ్బంది చేస్తే గులాబీ సైనికుల అడ్డుకుంటాం

- రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకేలా వ్యవహారిస్తుంది
- కాంగ్రెస్ ది రాజకీయ కక్ష సాధింపు
- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, శేరిలింగంపల్లి యువ నాయకులు రవీందర్ యాదవ్ ధ్వజం

**శేరిలింగంపల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, శేరిలింగంపల్లి యువ నాయకులు రవీందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాజకీయ కక్ష సాధింపులను చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి మరో చిల్లర డ్రామాకు ప్రయత్నిస్తున్నాడని వెల్లడించారు.ఇది ప్రజలు గమనిస్తున్నారని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. కేటీఆర్‌పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందించిన రవీందర్ యాదవ్... రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నాడని ధ్వజమెత్తారు.ఫార్ములా ఈ రేస్ పూర్తి పారదర్శకతతో జరిగిందని చెప్పారు. దీనిపై కేసు పెట్టి కాంగ్రెస్ సర్కార్ రెండేళ్లుగా కోడిగుడ్డుపై ఈకలు పీకుతుందని మండిపడ్డారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని,ప్రజలు అన్నీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు.కేటీఆర్‌కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉందని,రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటామని తెలిపారు.కాంగ్రెస్ సర్కార్ తీరుపై పోరాటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు కుట్రలు పన్నుతున్నారని,కాంగ్రెస్ చేస్తున్న దారుణలను అడ్డుకొని తీరుతామని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## ఓట్ చోర్, గద్ది చోడ్ నినాదంతో సంతకాల సేకరణకు ఏఐసిసి పిలుపు



**పరిగి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ ఓట్ చోర్ గద్ది ఛోడ్ అనే వివాదంతో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ఓట్ల దొంగతనంపై అవగాహన కల్పిస్తూ తలపెట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఏఐసీసీ కమీటిని ప్రకటించింది. ఈ కమీటికి రాష్ట్ర కోఆర్డినేషన్‌గా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్‌ను నియమించింది. కమిటీ చైర్మన్‌గా డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డిని సభ్యులుగా ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, తదితరులను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నియమించింది.

## ఘనంగా కార్తీక మాస పూజలు



**యాలాల్ నవంబర్ 20 ప్రజాజ్యోతి :** కార్తీక మాసం ముగింపు పూజలను గురువారం ఘనంగా నిర్వహించారు. యాలాల మండలం పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో కార్తీక మాసం ముగింపు సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో భజన కార్యక్రమం అభిషేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భజనలు నిర్వహించడంతో పండగ వాతావరణం నెలకొంది,ఈ కార్యక్రమంలో మల్లప్ప దస్తప్ప భీమయ్య ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, నవంబర్ 20,ప్రజాజ్యోతి
జగిత్యాల మండలం జాబితాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 18 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన



జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి, పెండెం నాగలక్ష్మి రాములు ఎంపీడీఓ రమాదేవి,డిఈ మిలింద్,ఎంపీవో రవి బాబు ,ఏఈ రాజమల్లయ్య, మాజీ సర్పంచ్ అంకం సతీష్ సీనియర్ నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రలను పరిశీలన కలెక్టర్ సత్యప్రసాద్

**- రైతుల సమస్యలు తెలుసుకుని నిర్వాహకులకీ కీలక సూచనలు**

మల్లాపూర్ నవంబర్ 20,ప్రజాజ్యోతి:
రైతులు కొనుగోలు కేంద్రాలలో వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, టోకెన్ విధానాన్ని కచ్చితంగా పాటించాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.ఈ మేరకు గురువారం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్, రాఘవపేట్, ఓబులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు ప్రక్రియ, సౌకర్యాలు, ధాన్యం రాకపోకలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రాల్లో నమోదు చేసిన ట్రక్‌షీట్లను



పరిశీలించి,గత సీజన్ రికార్డులతో పోల్చి ఈసారి ధాన్యం చేరికల పరిస్థితిని విశ్లేషించినట్లుగా తెలిపారు.ధాన్యం బరువు కొలతలు, తేమ శాతం పరీక్షలు, సంచుల సీలింగ్, రసీదుల జారీ వంటి అంశాలు పూర్తిగా పారదర్శకంగా ఉండాలని అధికారులు సూచించారు.రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్‌మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని, లారీలు అందుబాటులో లేక ఆలస్యం జరగకుండా నిరంతర పర్యవేక్షణ కలిగి ఉండాలని ఆదేశించారు. త్రాగునీరు, విశ్రాంతి స్థలాలు, రద్దీ నివారణ చర్యలను మరింత మెరుగుపరచాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.కొనుగోలు కేంద్రాల పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, సెంటర్ ఇంచార్జ్‌లతో సమన్వయం కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీసీఓ మనోజ్‌కుమార్, ఎంఆర్‌ఓతో పాటు మార్కెటింగ్, వ్యవసాయ, సివిల్‌సప్లయ్ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో అక్షర పాఠశాల సంచలనం..

బీర్ పూర్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):
బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థి ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో ఎంపికై సంచలనం సృష్టించారు.
డిసెంబర్ 6,7తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగనున్న అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు కొల్వాయి లోని అక్షర పాఠశాల విద్యార్థి ఆడెపు హర్షిత్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి తెలిపారు.బుధవారం జగిత్యాలలో నిర్వహించిన లీగ్ పోటీల్లో అండర్ 14 పాయింట్ ఫైట్ 58 కిలోల విభాగంలో పాల్గొని ప్రతిభను కనబర్చి సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయిలో నిలపడానికి మా అక్షర పాఠశాల ఎల్లప్పుడు కృషి చేస్తుందని, విద్యతోపాటు క్రీడల్లో మానసిక విభాగాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని మరియు నాణ్యతచదువులో ప్రతిభ కనబరిచేలా విద్యార్థులకు బోధించడంతోపాటు విద్యార్థులు



క్రీడల్లో తమకు నచ్చిన ఆటలలో వారి ఇంట్రెస్ట్ మేరకు ప్రతిభ కనబరిచేలా అక్షర పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచేల విద్యార్థులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. బీర్ పూర్ మండల పేరును రాష్ట్రస్థాయిలో మారుమోగేలా చేసి కేల్ ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో సెలెక్ట్ అయిన విద్యార్థి హర్షిత్ ను ,కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్ పిఈటీ %ఙ% ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో నుండి జాతీయస్థాయిలోకి ఎంపిక కావడానికి పాఠశాల యాజమాన్యం తరఫున పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తామని ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అక్షర పాఠశాల యాజమాన్యం తరఫున సహాయ సహకారాలు అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పాఠశాల కస్పాండెంట్ పైడి.మారుతి తెలిపారు.

# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 20 (ప్రజాజ్యోతి)
బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమం మహిళలు, పిల్లలు,





వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ చట్టాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అన్నారు. స్నేహితా కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ బాలల హక్కులను వివరిస్తున్నామని అన్నారు. బాల బాలికలు తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా 1098 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు.
ఎలాంటి వేధింపులు ఎదురవుతున్న పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పెట్టెలో ఫిర్యాదు వేయాలని అన్నారు. బాలలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బాల్యవివాహాలను నివారించాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం గురించి సమాచారం ఉంటే నిర్భయంగా తెలియజేయాలని అన్నారు.
అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లో పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సైన్ లాంగ్వేజ్ లో జాతీయ గేయం పాడిన వారిని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన ప్రభుత్వ క్రీడా పాఠశాల విద్యార్థులను అభినందించారు.
పిల్లల దత్తతకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.
ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గంగాధర్, మండల విద్యాధికారి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగు పై అవగహాన సదస్సు

బుగ్గారం నవంబర్20(ప్రజాజ్యోతి):
బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో ఉద్యాన, వ్యవసాయ సహకార శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ల ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ పంటసాగు పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి ఉద్యానవన అధికారి అర్చన మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగుతుంది అని తెలిపారు.మొక్కలను రైతులకు 90 శాతం సబ్సిడీ పై 20 రూలకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80-100 శాతం సబ్సిడీ అందిస్తు, ప్రతి సంవత్సరం ఎకరానికి 4200 రూపాయల చొప్పున 4 సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులు కూడా ప్రభుత్వం చెల్లిస్తుంది అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 5 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నవి, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు,వడగళ్ళ వానలవల్ల



ఎలాంటి పంట నష్టం ఉండదని,కోతుల బెడద అసలు ఉండదని అన్నారు. 1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కె కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం మద్దునూరు గ్రామ లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతు ఏనుగు ఆదిరెడ్డి క్షేత్రాన్ని సందర్శించారు ఈ కార్యక్రమం లో ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్,పాక్స్ సిబ్బంది రమేష్,లోహియా ఏడీబిల్ అయిల్ ఫీల్డ్ ఆఫీసర్ రమణ,రైతులు కొమ్మినేని తిరుపతి,మిట్టపల్లి సత్యం రావు,ఎనుగు అది రెడ్డి,
కాటిపెల్లి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల జ్ఞాపకార్థంగా అంగడి బజార్ లో అన్నపూర్ణ సేవ సమితి వారిచే అన్నదానం

### అన్నపూర్ణ అన్న ప్రసాద సేవా సమితి ప్రతినెల అమావాస్య రోజున చేస్తున్న అన్నదానం అభినందనీయం.

జగిత్యాల టౌన్,నవంబర్ 20,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్ లో ముందుగా అన్నపూర్ణ మాతకు లో ప్రత్యేక పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తదుపరి అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు జగిత్యాల అన్నపూర్ణ అన్న ప్రసాద సేవాసమితి వారు



ప్రతి నెల అమావాస్య రోజున వచ్చిన బీదవారి వారందరికీ అన్నప్రసాదం అందించడానికి వందలాది మంది సభ్యులు ఒక కమిటీగా ఏర్పడి, ప్రతి అమావాస్య రోజున 1500 మందికి అన్న ప్రసాదం ప్రతి నెల అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ఈనెల 2025 నవంబర్ 20 గురువారం రోజున అంగడి బజార్ లో అన్నప్రసాదాన్ని ఘనంగా నిర్వహించారు. తదుపరి ఈ అన్న ప్రసాదం ప్యాక్ చేసి బస్టాండ్ తదితర ప్రాంతాల్లో బీదలకు అందచేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా వైశ్య సంఘము అధ్యక్షుడు మైలారపు లింబద్రి మాట్లాడుతూ పెద్దల పేరు మీద ప్రతినెల అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అన్న ప్రసాద కార్యక్రమాలను ప్రతినెల చేపడుతున్న అన్నపూర్ణ సేవా సమితి నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి జగిత్యాల పట్టణ వైశ్య సంఘము అధ్యక్షుడు వూటూరి నవీన్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం అనేది చాలా చక్కటి ఆలోచన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా వారికి ప్రత్యేక ధన్యవాదాలు మనం ఇకనుంచి అయినా మన ఇండ్లలో జరిగే ఏ కార్యక్రమానికైనా అనవసర ఖర్చులు పెట్టకుండా ఇలా అన్నదానం చేయడం వల్ల పేదల కడుపు నిండుతుంది అలాగే వారి కడుపు నింపిన వారము అవుతాము అని అన్నారు ఇలా చేయడం వలన ఇంతకుమించి ఆనందము మరొకటి ఉండదు అని అన్నారు. భవిష్యత్తులో శుభకార్యాలకు వృధా ఖర్చులు పెట్టకుండా ఈ అన్నపూర్ణ అన్న ప్రసాద సేవాసమితి వారి కార్యక్రమంలో భాగస్వామ్యులం అయ్యి వందలాది మంది కడుపు నింపి వారి కండ్లలో సంతోషం చూడాలని కోరారు.



ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న వీరికి సహకరిస్తున్న వారి వారి కుటుంబాలకు ఆ ముక్కోటి దేవుళ్ళ కృప కటాక్షాలు కలగాలని ఆ దేవున్ని వేడుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ పాత రమేష్,గుడిక శ్రీనివాస్ ,జగిత్యాల పట్టణవైశ్య సంఘం కార్యదర్శి బోడ్ల జగదీశ్వర్,ట్రెజరర్ పెద్ది శ్రీనివాస్, పెంబట్ల వాసవి మాత ఆలయ చైర్మన్ మరియాల రాజన్న,చకినం కిషన్, ఏసి ఎస్ రాజు,కొక్కు గంగాధర్, అన్నపూర్ణ అన్న ప్రసాద సేవా సమితి చైర్మన్ చకిణం ప్రసాద్, గంప రాములు, మురికి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, నవంబర్ 20( ప్రజాజ్యోతి)
వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రులలో చికిత్స పొంది అర్హత గల వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో 18 మందికి మొత్తం కలిపి 6 లక్షల 70 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటి వరకు 846 మందిని నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఆదుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే మా కోరిక అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.లబ్ది దారులు జుట్టు



లక్ష్మీనారాయణ,దారం స్రవంతి,దర్యపల్లి వాణి,పురుమల్ల శ్రీలత,ముజీబున్నీసా బేగం, యాసమీన్ ఫాదౌస్,గుర్రం సురేష్, యెన్నం మహిపాల్,సైద్ సుమర్,మహంకాళి ప్రసాద్,అహ్మద్ అలీ,భూలక్ష్మి,రాజేంద్ర ప్రసాద్, మాచర్ల శేఖర్,సుతారి మల్లేశం, సయ్యద్ మస్తాన్,గుంటి మల్లయ్య,కిష్టయ్య లకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

వేములవాడ రూరల్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి )
ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం ఆచంపల్లి, వెంకటాంపల్లి, నమిలిగుండుపల్లి, చందుర్తి మండలం మూడపల్లి,ఆశిరెడ్డిపల్లి, రామన్నపేట, చందుర్తి, మల్యాల, నర్సింగాపూర్, కిష్టంపేట్, జోగాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంబించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు.



## ఘనంగా కార్తీక మాసం చివరి రోజు వనభోజనం

జగిత్యాల టౌన్, నవంబర్20, ప్రజాజ్యోతి
కార్తీకమాసములో బంధువులు, స్నేహితులతో కలసి చెట్ల నీడలో కలసి భోజనం చేయటాన్ని వన భోజనం అంటారు.ఇలా చేయడం అనేది ప్రకృతితో మన బంధాన్ని గుర్తుచేసుకునే రోజుగా చెప్పవచ్చు ఈ సంవత్సరం 2025 నవంబర్20 గురువారం రోజుతో కార్తీక మాసం పూర్తి అవుతుంది అనె సందర్భంలో మళ్ళీ వచ్చే 2026 సంవస్త్రం వరకు గుర్తుగా ఈ కార్యక్రమంను లక్ష్మీ నరసింహస్వామి సేవ సమితి నిర్వహించుకుంటున్నాము అని తెలిపారు ఈ వనబోజనం ప్రాముఖ్యత ను తెలుపుతూ ప్రకృతి వనభోజనం కార్తీక మాస పూజా విధుల్లో ముఖ్యమైనది. కార్తీక మాసంలో వనభోజనం ఆచరించడం ఆధ్యాత్మిక, సామాజిక భావనలను పెంచుతుంది. ముక్తికే కాదు సమైక్యతకు, చక్కని ఆరోగ్యానికి దోహదపడుతాయి. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతాయి. వన భోజనం అంటే పచ్చటి ఆకుల మధ్య ప్రకృతి వనభోజనం కార్తీక మాస పూజా విధుల్లో ముఖ్యమైనది. కార్తీక మాసంలో వనభోజనం ఆచరించడం ఆధ్యాత్మిక, సామాజిక భావనలను పెంచుతుంది. ముక్తికే కాదు సమైక్యతకు, చక్కని ఆరోగ్యానికి దోహదపడుతాయి. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతాయి. వన భోజనం అంటే పచ్చటి ఆకుల మధ్య ప్రకృతిలో మమేకమై ప్రకృతికి నివేదించే అందరూ కలిసి ఆనందంగా ఆరగించడం. ఆ తరువాత అందరూ కలిసి వండిన పదార్థాలను దేవునికి నివేదించి ఉసిరిక, అశ్వత్థ, బిల్వ తదితర వృక్షాల నీడలో సామూహింగా భోజనం చేశారు ఈ వన భోజన విశిష్టత ను లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు శ్రీ అరూట్ల పూర్ణ చంద్ర చార్యులు వివరిస్తూ ఇలా వన బోజనాలని చెట్ల క్రింద చేయడం వలన వృక్షాల మీదుగా వచ్చే గాలులు, ముఖ్యంగా ఉసిరిక వృక్షం నుంచి వచ్చే గాలి శరీరారోగ్యానికి ఎంతో ఉపయుక్తమని ఆయుర్వేద వైద్య విధానంలో ఉన్నది ఈ ఉసిరి చెట్టునే ధాత్రీ వృక్షం అని , ఆమలక వృక్షం కూడా అంటారు. అందుకే ఈ వనభోజనానికి ధాత్రి భోజనం అని పేరు కూడా ఉంది. ధాత్రీ వృక్షాల నీడన అరటి ఆకుల్లో కానీ, పనస ఆకుల్లో కానీ పలు వృక్ష జాతులున్న వనంలో ప్రధానంగా ఉసిరి చెట్టు కింద భక్తితో భుజిస్తే ఆశ్వమేధ యాగ ఫలం సిద్ధిస్తుందని వేద, పురాణాలలో వివరించడం జరిగింది అని తెలిపారు



ఇలా ప్రతి ఒక్కరు ఒక్క చోట చేరుకొని భూమీ మీద కూర్చొని ఇలా వనభోజనం చేయడంవల్ల ఆధ్యాత్మిక ఫలితాలు, ఆరోగ్యంతో పాటుప్రజల్లోఆత్మీయతానురాగాలు పెంపొంది సామాజిక సామరస్యతకు, సమైక్యతకు దోహదం చేస్తుంది అని అన్నారు. ఆనందానికి సంకేతం పచ్చదనం, దాన్ని పంచుకుంటూ ఆనందాన్ని మనసులో నింపుకొంటూ చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఆటపాటలతో, నృత్య గీతాలతో ఆనందంగా గడుపుతారు వనంలోకి వెళ్ళి ఆ ఉసిరి చెట్టు కింద, తులసి బృందావనంలో చక్కగా వంట చేసుకుని, పరమేశ్వరుడికి మహా న్వైవేద్యం పెట్టి, అందరూ ఒక్కటిగా నిలబడి అన్నం తిని, ఆ ప్రకృతి అనుగహాన్ని, పరమాత్మ అనుగహాన్ని పొంది ఇంటికి తిరిగి రావడాన్ని వన భోజనమని పేరు అని పండితులు తెలిపారు వనభోజనం ఎందుకు నిర్దేశించారో అందుకే చేయాలి. చేయకూడని పనుల కోసం వన భోజనాలకు వెళ్లకూడదు అని కూడా తెలిపారు

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మీరు పార్టీ మారకపోతే బి ఆర్ యస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొను

### జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

జగిత్యాల టౌన్, నవంబర్ 20,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా బిఆర్ యస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఇటీవల జగిత్యాల నియోజకవర్గం బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో బి ఆర్ యస్ కార్యకర్త నారపాక రవీందర్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కు బి ఆర్ యస్ కండువా కప్పడానికి ప్రయత్నిస్తే పోలీస్ వారు అరెస్ట్ చేయడాన్ని ఖండించిన జిల్లా అధ్యక్షులు జగిత్యాల ఎమ్మెల్యే ని కోరుతున్న మీరు పార్టీ మారలేదు అంటారు.కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదంటారు పార్టీ మారకపోతే బి ఆర్ యస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొను మా పార్టీ కార్యకర్తలతో తిరుగు మీ ముఖ్యమంత్రి అబద్దాల పుట్ట ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న విషయం అందరికి తెలుసు తెలంగాణ సాధించిన కేసీఆర్ ని నోటికొచ్చిన మాటలు మాట్లాడటం ప్రజలను రెచ్చగొట్టి జూబ్లీహిల్స్ గెలుపు అమలు కానీ హామీలు ప్రజలను మోసం చేస్తూ గెలుస్తున్నావ్ తెలంగాణ ప్రజలకు విన్నపం కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉంది ఒక సారి ఆలోచించండి ఎన్ని రోజులు మోసపోతారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయి మళ్ళీ మోసం చేస్తారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారలేదు అంటున్నారు కాబట్టి ఇప్పుడే జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయానికి



రావాలి.మీకు కండువా కప్పడానికి సిద్ధంగా ఉన్నాం.మా సవాల్ ని స్వీకరించి రాగలరు అని అన్నారు.దావ వసంత సురేష్ మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బి ఆర్ యస్ పార్టీ ద్వారా గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరి అనర్హత వేటు పడుతుంది. నేను కాంగ్రెస్ లో చేరలేదు సభ్యత్వం తీసుకోలేదు. బి ఆర్ యస్ పార్టీ లోనే ఉన్నాను అంటున్నారు.బి ఆర్ యస్ పార్టీ మీటింగ్ లకు రావాలి.జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తే మీ ఆధ్వర్యంలో మీ అనుచరులు గెలుపు సంబరాలు జరుపుతారు.
ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారు.తాళ్ల ధర్మారంలో నారపాక రవీందర్ ను బి ఆర్ యస్ పార్టీ కండువా కప్పుకోవాలని కోరిన%శీ%దుకు పోలీస్ నిర్బంధాన్ని ఖండించారు.మేము సవాల్ విసురుతున్నాం మీరు వచ్చి కండువా కప్పుకోవాలి లేదంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసారి బాబు,పాక్స్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, అర్బన్, రూరల్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్ ఆయిల్నేని ఆనంద్ రావు, నాయకులు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, నీలి ప్రతాప్, హరీష్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు.

## కాకర్లపల్లి పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు

సత్తుపల్లి నవంబర్ 20(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బాలల హక్కుల వారోత్సవాలు లో భాగంగా 14 నుంచి 20వ తారీకు వరకు జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా, బాల,బాలికలకు,బాలల హక్కుల గురించి వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం ,మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించినారు .మరియు పిల్లలతో ప్రతిజ్ఞ నిర్వహించినారు . ఈ సందర్భంగా సిడిపిఓ మెహర్ ఉన్నిసా



మాట్లాడుతూ పిల్లలు హక్కులపై తెలుసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని,మంచి చెడు పై అవగాహన కలిగి ఉండాలని,సమాజం లో మంచిని మాత్రమే గ్రహించాలని,ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో చర్చుకునే చర్చించుకునే విధంగా ఉండాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ లు రమాదేవి, కాకర్లపల్లి పంచాయతీ పరిధిలో అంగన్వాడి సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంచార్జ్ సత్యనారాయణ , ఉపాధ్యాయులు,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జరుపుల బద్రి చిత్రపటానికి ఘన నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు.


కారేపల్లి, నవంబర్ 20, ప్రజాజ్యోతి: సింగరేణి మండలం వెంకట్యాతండా గ్రామ పంచాయితీ కి చెందిన జర్పల భద్రి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. ఆమె దశదిన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాని కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి జర్పల బద్రి ఆత్మకు శాంతి



చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లా నాయక్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, వాంకుడోత్ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ గుగులోత్ కృష్ణ, యువ నాయుకులు గుగులోత్ శోభన్ నాయక్, మాలోత్ దేవ్ సింగ్, కడారి ఉపేందర్, బానోత్ జామ్లా నాయక్, అంగోత్ నందియా తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బాలికలకు పలు ఆరోగ్యకరమైన సూచనలు చేసిన ఐసిడిఎస్ సిబ్బంది.

కారేపల్లి, నవంబర్ 20, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రం కారేపల్లి హైస్కూల్ నందు గురువారం యుక్త వయసు బాలికలకు గుడ్ టచ్, బాడ్ టచ్, బాలల హక్కుల గురించి ఐసిడిఎస్ సిబ్బంది పలు సూచనలు సలహాలు తెలిపారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిబ్బంది



మాట్లాడుతూ యుక్త వయసు బాలికలు ఆరోగ్యంగా ఉండటానికి సమతుల ఆహారం తీసుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, బాల్య వివాహాలు చట్టవిరుద్ధం బాల్య వివాహాలు చేసుకుంటే కలిగే అనర్థాల గురించి టోల్ ఫ్రీ నెంబర్లు వివరాలు, సెల్ ఫోన్ వాడకాలు నుంచి వచ్చే అనర్థాల గురించిఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రాధమ్మ, మాలతి, గీత బాయి, రమణ, దేవేంద్రమ్మ సింగరేణి హై స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, బాలికలు పాల్గొన్నారు.

## ఏరియా క్రీడాకారులకు సన్మానం...

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 20 – ప్రజాజ్యోతి: నాగపూర్ లో జరిగిన కోల్ ఇండియా స్థాయి బాడీ బిల్డింగ్ , వెయిట్ లిఫ్టింగ్, పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ విచ్చేశారు. కో ఆర్డినేటర్ భీముడు గారి ఆధ్వర్యం లో సీల్ లో స్వర్ణ పతకం సాధించిన వారికి సన్మానించడం జరిగింది. ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోల్ ఇండియాలో గోల్డ్ మెడల్ సాధించి కంపెనీకి మంచి పేరును తీసుకొచ్చేందుకు



పవన్, రామకృష్ణ కి అభినందనలు తెలియజేశారు. పవన్, రామకృష్ణ ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మేనేజ్మెంట్ తో మాట్లాడి మాకు మెరుగైన సౌకర్యాలు కల్పించేతట్టు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భీముడు, మరియు నాయకులు పోషం శ్రీనివాస్, సాగర్, గోపి కుమార్, జయరాజు, చిలక రాజయ్య, గౌస్, భరత్, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, నాగ మోహన్, దాసి రవీంద్ర, యాకుబ్, దేగల నాగేశ్వరరావు, జనార్ధన్, కీర్తి కుమార్, జయరాజు, సాంబశివరావు, రాజేశ్వరరావు, కీధరపు సత్యనారాయణ, అశోక్, వెంకటేశ్వర్లు, అనుకరాజు, అంకుస్ , కిషోర్, కిరణ్, వెంకట్రావు, సురేష్, తదితరులు పాన్గొన్నారు.

## స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే చర్యలు తప్పవు

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్కూల్ ఆటో పేరుతో విద్యార్థులను పరిమితి మించి ఎక్కిస్తే సహించేది లేదని, అలాంటి ఆటోలకి చర్యలు తీసుకోక తప్పదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.గురువారం పాఠశాలల వాహనాలను ట్రాఫిక్ పోలీసులు తనిఖీ చేశారు. ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు, స్కూల్ బ్యాగులు, లంచ్ బాక్సులు, వాటర్ బాటిళ్లతో కిక్కిరిసిపోయి ప్రయాణిస్తున్నారని గుర్తించి జరిమానా విధించారు. ఇలా ప్రయాణాలు చేయటం సరైంది కాదని.. చిన్న పొరపాటు జరిగినా ఘోరం తప్పదని,ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం కూడ రోడ్డు భద్రతా నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించటమే అని అన్నారు.ఈ రకమైన నిర్లక్ష్యపు రవాణా పద్ధతుల వల్లే రోడ్డు



ప్రమాదాలు జరుగుతున్నాయనే విషయన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని సూచించారు.

## ఎస్.ఆర్ & బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ఖమ్మం

### పుస్తక పఠనమే వ్యక్తిత్వ వికాసానికి పునాది

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక పుస్తక పఠనమే , ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు తమ వ్యక్తిత్వవికాసానికి,మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తుందని ప్రముఖ కవి విమర్శకులు విశ్రాంత తెలుగు



అధ్యాపకులు డా.సీతారాం అన్నారు. గురువారం ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి అధ్యక్షతన గ్రంథాలయ విభాగం నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు.ఎంత విస్తృత పుస్తక పఠనం చేస్తామో అంత ప్రాపంచిక జ్ఞానం, జీవితం పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందనితెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రకృతి వైద్యులు,డా.పి.సి.వి స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ప్రకృతి సిద్ధమైన జీవన విధానాన్ని అవలంబించిపుడు,చదువు పట్ల ఏకాగ్రత, మానసిక ఒత్తిడి లేని ప్రశాంత జీవితాన్ని గడపవచ్చని తెలిపారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయధికారిణి ఎస్.లలితకుమారి మాట్లాడుతూ అద్భుతమైన కళాశాల గ్రంథాలయాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.జిల్లా గ్రంథాలయానికి ధీటుగా కళాశాల గ్రంథాలయం ఉందని ప్రశంసించారు.అనంతరం కళాశాల గ్రంథాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పి.విజయ్ కుమార్ గతవారం రోజులుగా నిర్వహించిన వివిధ కార్యక్రమాల నివేదిక ను వెల్లడించారు.వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్,, పుస్తక పఠన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మెమెంటో తోపాటు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో అధ్యాపకులు,డా.ఏనర్సమ్మ,డా.జెఅనురాధ, డా.బంగారి,డా.కార్తీక్,డా.కిరణ్ , వివిధ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో ఏర్పాట్లను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 20, ప్రజా జ్యోతి రాష్ట్రజి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రానున్న నేపథ్యంలో, ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన యూనివర్సిటీ క్యాంపస్ లో పర్యటించిన కలెక్టర్ అకాడమిక్ బ్లాక్ రిపేర్ వర్క్స్, ఆడిటోరియం మరమ్మత్తులు, బాలుర కామన్ మెస్ , బాలికల హాస్టల్ పనుల పురోగతిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఆడిటోరియంలో మౌలిక వసతులు, సీటింగ్ ఏర్పాట్లు, స్టేజ్ సెటప్, లైటింగ్, ఎలక్ట్రికల్ పనులు వంటి అంశాలన్నీ నాణ్యతతో పూర్తవ్వాలని ఆయన సూచించారు. యూనివర్సిటీ పాత , కొత్త భవనాల సుందరీ కరణ, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధి, క్యాంపస్ అంతటా పరిశుభ్రత, లైటింగ్ పనులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు%–%సలహాలు చేశారు, ముఖ్యమంత్రి ప్రారంభించే శిలాఫలకం ఏర్పాట్లను కూడా పరిశీలించి, దాని వద్ద ఏర్పాట్లు ఆకర్షణీయంగా, సముచిత ప్రమాణాలతో ఉండాలని సంబంధిత అధికారులకు



ఆదేశించారు. విద్యార్థుల వసతి గృహాల్లో ఫర్నిచర్ అమరిక, నీటి సదుపాయాలు, శౌచాలయాల మరమ్మత్తులు, వసతి ప్రాంతాల పరిశుభ్రత వంటి అంశాలను ఆయన సమీక్షించారు. క్యాంపస్ ఆవరణ మొత్తం పచ్చదనం ఉండేలా మొక్కలు నాటడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జగన్మోహన్ రాజును కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, అన్ని ఏర్పాట్లు అత్యున్నత నాణ్యతతో పూర్తవ్వాలని సూచించారు. విద్యా రంగంలో జిల్లాకు ఇది ఒక ప్రధాన మైలురాయి అవుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం అన్ని శాఖల సమిష్టి బాధ్యత అని స్పష్టం చేశారు. అధికారులు అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గందోత్సవంతో గుబాళించిన మతసామరస్యం

**-ఇల్లందులో ఘనంగా 23వ ఉర్సు ఉత్సవాలు**

**-ఉరోత్సవంతో పట్టణ వీధులన్నీ ఆధ్యాత్మికం**

**-అలరించిన నృత్యాలు, కోలాటలు, గుర్రాల చిందులు**

ఇల్లందు, నవంబర్ 20, ప్రజాజ్యోతి: ఉర్సుమహోత్సవంలో ఇల్లందు ప్రాంత మంతా ఆధ్యాత్మికతో పరవశించిపోయింది.



వేలాదిగా ఉర్సు మహోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన భక్త జనంతో పట్టణంలోని పురవీధులన్నీ కిక్కిరిసిపోయాయి. 23 ఏళ్లుగా ఇల్లందులో జరుగుతున్న ఉర్సు వేడుకల్లో కుల మతాలకు అతీతంగా వేలాదిగా భక్తులు తరలివచ్చారు. శాంతికి ప్రతి రూపంగా భక్తజనం అంతా తెల్లని వస్త్రాలు ధరించి ఎంతో క్రమశిక్షణతో పట్టణంలోని హసేన్–హుసేన్ నాల్ హైదర్ నుంచి సత్యనారాయణ పురం లోని దర్గాకు పవిత్ర సందళ్, నిషానీలను బగ్గీలతో ఎంతో క్రమశిక్షణతో ఊరేగింపుగా తీసుకువచ్చి సమర్పించారు. సందల్ ఊరేగింపులో భాగంగా భక్తజనం అంతా ఎంతో భక్తిశ్రద్ధలతో అడుగడుగున పవిత్ర జలాలతో స్వాగతం పలికారు. పట్టణం నుండి ప్రారంభమైన ఉర్సే షరీఫ్ ఉత్సవాలు ఆలయ మాలిక్ లు, భక్తులు, అయ్యప్ప మాలదారులు, కోయ నృత్యాలు, గుర్రాల చిందులతో తీసుకొచ్చారు. ఊరేగింపు అనంతరం సత్యనారాయణ పురం దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉర్సుమహోత్సవంలో కులమతాలకతీతంగా జిల్లా నుంచి కాకుండా ఉమ్మడి రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. 23 సంవత్సరాలుగా ఇల్లందులో కొనసాగుతున్న హజరత్ ఖాసీం దుల్హ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఇల్లందు పట్టణంలోని నెంబర్ 2బస్తీలో వెలసిన హజరత్ ఖాసిం దుల్హ దర్గా షరీఫ్ సంబంధించిన ఉర్సు ఉత్సవం ఎంతో కన్నుల పండుగగా సాగుతుంది. ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి తరువాత వచ్చే అమావాస్య రోజున నిర్వహించే ఈ ఉర్సు మహోత్సవం ప్రతి ఏటా భక్తజనం పెరుగుతూ వస్తున్నారు. గతంలో పట్టణానికే పరిమితమైన ఈ ఉర్సు ఉత్సవాలను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు పోటేత్తుతున్నారు. నమ్మి కొలిచిన వారి కోరికలు తీర్చే విధంగా హాజరత్ నాగుల్ మీరా దర్గా షరీఫ్ విరాజిల్లుతుందని భక్తులు పేర్కొంటున్నారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో మతాలకతీతంగా భక్తులు పాల్గొంటూ మతసామరస్యానికి భిన్నత్వంలో ఏకత్వంగా హాజరత్ నాగుల్ మీరా ఉర్సు ఉత్సవాలు నిలుస్తున్నాయని భక్తులు పేర్కొంటున్నారు.



## హొంగార్డ్ ఉద్యోగుల ఆరోగ్య భీమాపథకంపై అవగాహన సదస్సు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక హొంగార్డు ఉద్యోగుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ ఉన్నతాధికారులు బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.యాక్సిస్ బ్యాంక్, బజాజ్





అలియాంజ్ సాధారణ భీమా భాగస్వామ్యంలో తక్కువ ధరలో 33 లక్షల ఆరోగ్య బీమా పథకం ద్వారా హొంగార్డ్ ఉద్యోగులు పొందే ప్రయోజనాలపై సంబంధిత అధికారులతో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని కళ్యాణ మండపంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి నిర్వహించారు.కార్యక్రమంలో ఏఆర్ ఎసిపి సుశీల్ సింగ్, నరసయ్య ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వసూళ్లు త్వరగా పూర్తి చేయండి.

కారేపల్లి, నవంబర్ 20, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో వేగం పెంచాలని, నూరు శాతం వసూళ్లు చేయాలని ఎంపీడీవో





పి.శ్రీనివాసరావు, ఎంపీ ఓ, ఎం. రవీంద్ర ప్రసాద్ లు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ట్రేడింగ్ లైసెన్సులు రెన్యువల్ చేపిస్తూ, పంచాయతీలోని సైడ్ కాలువలు శుభ్రంగా ఉంచేలా చూడాలని అన్నారు. పంచాయతీ లలోనే ట్రాక్టర్లను గ్రామంలో తిప్పాలని, చెత్త చదారం లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది వరకు కార్యదర్శులు ఇంటి పన్ను వసూళ్లలో ముందంజలో ఉన్న కొంతమంది వెనకాల పడి ఉన్నారని. వెనకబడిన వారు పంచాయతీలో పర్యటిస్తూ వసూళ్ల కార్యక్రమం ముమ్మరం చేయాలన్నారు. స్థానిక పంచాయతీలలోనే మల్టీపర్పస్ వర్కర్లతో కలిసి నూరు శాతం పన్ను వసూళ్లు చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ బి టీఎస్ టీఎస్ జిల్లా మేనేజర్

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 20, ప్రజా జ్యోతి చంద్రుగొండ,, కొత్తగూడెం, అన్నపురెడ్డిపల్లి, మండలాల్లోని మీసేవ కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించేందుకు గురువారం ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు , తెలంగాణ గ్రీవెన్స్ అండ్ ట్రాన్సాక్షన్ సిస్టమ్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీసేవ కేంద్రాల నిర్వహణ, శుభ్రత, సాంకేతిక వసతులు, సిబ్బంది ప్రవర్తన, సేవల వేగం వంటి అంశాలను పరిశీలించారు.



కేంద్రాలకు వచ్చే ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులు ం ముఖ్యంగా ఆదాయ ధ్రువపత్రాలు, మౌలిక వృత్తి ధ్రువపత్రాలు, రేషన్ కార్డులు, జనన/మరణ ధ్రువపత్రాలు, వృద్ధాప్య పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులు ం వాటి ప్రాసెసింగ్ స్థితిని పరిశీలించారు. మీసేవ ఆపరేటర్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రామాణిక రుసుముల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని, అధికారులు స్పష్టం చేశారు. సూచిక బోర్డులు, సేవల జాబితా, సేవలకు సంబంధించిన రుసుముల వివరాలు కేంద్రంలో స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక రుసుములు వసూలు చేయరాదని, అలా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను ఎట్టి పరిస్థితుల్లో కూడా మోసగించకూడదనీ, పారదర్శకతతో సేవలు అందించాలనీ, ప్రతి వినియోగదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్ నాయకులు

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 20. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టి డబ్ల్యూ జేఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సూపరిండెంట్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గతంలో మంత్రిగా ఉన్న మహమ్మద్ షబ్బీర్ అలీ జర్నలిస్టులకు కామారెడ్డి శివారులోని సర్వే నెంబర్ 527 లో ఇళ్ల స్థలాలకై పట్టాలు మంజూరు చేశారన్నారు. ఆ తర్వాత 2014 లో ఏర్పడిన బిఆర్ఎస్ ప్రభుత్వం అట్టి స్థలాన్ని జర్నలిస్టులకు ఎలాంటి సమాచారం లేకుండానే స్వాధీనం చేసుకొని కలెక్టర్ సముదాయ భవనాలను నిర్మించారన్నారు. అనంతరం జర్నలిస్టులకు వేరే ప్రదేశంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలిపి, ఏళ్లు గడిచినా ఆప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో నైనా జర్నలిస్టుల సమస్యలైన ఇళ్ల స్థలాల పట్టాలు, నూతన అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ తరపున మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరుతున్నామని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కృష్ణమాచారి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మోహన్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ దశరథం, ఈసీ మెంబర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీపై సమీక్ష

సదాశివనగర్ నవంబర్ 20 (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయవలసిందిగా మండల స్థాయి సిబ్బందిని సర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ ఆదేశించారు. గురువారం సదాశివనగర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన దూరవాణి కార్యక్రమంలో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సాధికారత కొరకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. సమాజంలో మహిళల గౌరవం ఆత్మవిశ్వాసం





పెంచే దిశగా ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల పథకం అని వెల్లడించారు. గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల్లో ఉన్న మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద చీరలు పంపిణీ చేయాలని సూచించారు సంఘాల్లో లేని మహిళలను సంఘాల్లో చేర్పించి చీరలు అందజేయాలని కోరారు. చీరలు పంపిణి చేయడానికి విధి విధానాలు పాటించాలని సిబ్బందిని కోరారు. చీరలు పంపిన కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని మొదట జిల్లా స్థాయిలో నియోజకవర్గం స్థాయిలో ప్రారంభించి అనంతరం గ్రామస్థాయిలో ప్రారంభించాలని కోరారు. డిసెంబర్ 9 వరకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్, సీసీలు అంజయ్య, ప్రతాప్ రాజు, భూమయ్య, నరేంద్రరెడ్డి, అకౌంటెంట్ రమేష్, వివోఏలు పాల్గొన్నారు.

## పదోసారి..

మొదటిపేజీ తరువాయి..

'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయ్యారు. . బిహార్‌లో ఎన్డీయే విజయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్న ప్రధాని మోదీ, 'గంచా మూమెంట్' తీసుకొచ్చారు. మెడలోని కండువా తీసి తలపై గుండ్రంగా తిప్పుతూ జనాన్ని ఉర్రూతలూగించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని ఉదయం నుంచీ చాలా ఉత్సాహంగా కనిపించారు. వేదిక వద్దకు చేరుకునే సందర్భంలో కూడా ప్రధాని తన కండువా గాల్లో ఊపుతూ అక్కడికి చేరుకున్న ప్రజల్ని ఉత్సాహపరిచే యత్నం చేశారు. కాగా, బిహార్‌కు పదవసారి ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా తదితర ఎన్డీయే పెద్దలు హాజరయ్యారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన ఈ వేడుకకు భారీ ఎత్తున జనం హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఎం మోదీ తన కండువాతో జనాల్ని ఉత్సాహపర్చారు.



## 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే బండి సంజయ్ గురువారం నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే.ఆ సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది.


**SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY**
**Rimmanaguda, Gajwel-Siddipet-502312**
**Approved by PCI, New Delhi, Affiliated to JNTUH.**
**(Sponsored by Surabhi Educational Society, Regd: 3819, Estd:1990)**

**M.PHARMACY SPOT ADMISSION NOTIFICATION FOR 2025-26**

| SL.NO. | PGECET RANK | H.T.NO | Name of Candidate | Course | Allotted Category |
|---|---|---|---|---|---|
| 01 | 2914 | 9510180459 | PREMA CHANDRAKANTH | M.Pharmacy – Pharmaceutics | REG_EWS_OU_GEN |

The above convener allotted student not reported to the college in time and treated as vacancy and the seat will be filled with spot admission. Eligible candidates can apply for Spot 01 seat in person by paying application fee. Last date for submission of filled application form is 26/11/2025.
Course Offered: M.Pharmacy – Pharmaceutics (01 seat).
**Contact Nos: 8179054347, 9246918821, www.sdrcpedu.org**


# లాంఛనంగా మంత్రి సీతక్క చేతులమీదుగా చీరల పంపిణీ

**మహిళలకు బొట్టు పెట్టి చీర అందించిన మంత్రి సీతక్క**

**బిక్నూర్ మండలంలో పండుగ వాతావరణం లో ఘనంగా చీరల పంపిణీ కార్యక్రమం**

**మొట్ట మొదటి సారిగా కామారెడ్డి జిల్లా నుండి చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 20. (ప్రజాజ్యోతి):
గురువారం కామారెడ్డి జిల్లా బిక్నూర్ మండలంలోని మార్కెట్ యార్డ్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మహిళల అభ్యున్నతి నే లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "మహిళల ఉ న్నతి %-% తెలంగాణ ప్రగతి" కార్యక్రమం లో భాగంగా ఈ పంపిణీ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సీతక్క , ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, ఎంపి సురేష్ షెట్కర్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, గ్రంథాలయ ఛైర్మెన్ చంద్రకాంత్ రెడ్డి, మార్కెటింగ్ ఛైర్మెన్ రాజు లతో కలసి మహిళలకు ప్రత్యేకంగా బొట్టు పెట్టి చీర, సారె లను అందజేశారు. పండుగ సందడి నిండిన వాతావరణం లో మహిళలు హర్షాతిరేకాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక శ్రేయస్సు కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి మహిళ ఆనందంగా పండుగలను జరుపుకునేందుకు ఇందిరమ్మ చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు మరింత బలాన్ని ఇస్తాయని తెలిపారు. మహిళల సాధికారత పై ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల సందర్భంగా మహిళలనుద్దేశించి మాట్లాడుతూ "ఇందిరా గాంధీ స్ఫూర్తితో ప్రతి మహిళా 'ఉక్కు మహిళ'గా ఎదగాలి" అని అన్నారు. మహిళల ధైర్యం, నాయకత్వం, పట్టుదల దేశాభివృద్ధికి కీలకమని, ఇందిరాగాంధీ చూపించిన ధైర్యసాహసాలు ఈ తరం మహిళలకు మార్గదర్శకమని ఆమె పేర్కొన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ%-%స్వయం సహాయక కార్యక్రమాలు మహిళలను మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సంకల్ప దిశగా సాగుతున్నదని స్పష్టం చేశారు. ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నిన్న నవంబర్ 19 న కోటి మందికి కోటి చీరలు మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదంతో చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారని, వారిని ఇంకా బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని రకాలుగా అభివృద్ధి దిశగా ముందుకు వెళుతున్నదని తెలిపారు. బిక్నూరు మండల అభివృద్ధికి తనవంతుగా తోడ్పడతానని ఆన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని షెడ్యూల్ ఖరారు చేసి, ప్రతీ ఇంటికీ వెళ్లి బొట్టు పెట్టి చీర సారె అందించడం జరుగుతుందని, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, డిసెంబర్ 9 వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డిప్యూటి ట్రైనీ కలెక్టర్ రవితేజ, సంబంధిత జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## వ్యవసాయం బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది :మంత్రి సీతక్క

**రైతును రాజుగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**92.80 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీతక్క**

**మొట్టమొదటిసారిగా బొట్టు పెట్టి చీరల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం**

భిక్కనూరు నవంబర్ 20 (ప్రజాజ్యోతి):
భిక్కనూరు మండలంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం మంత్రి సీతక్క చేతుల మీదుగా మండల మొత్తానికి 92.80 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... మార్కెటింగ్ కమిటీ కాంప్లెక్స్ లో 11 షాపులకు మరియు మీటింగ్ హాలు టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యమని రైతులు పండించే ప్రతి పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తూ వారికి అండగా నిలుస్తుందని ఆమె అన్నారు వ్యవసాయం బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని అందుకే మార్కెట్ యార్డుల అభివృద్ధి పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు ఈ కార్యక్రమనికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, ఎస్పి రాజేష్ చంద్ర,అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎడ్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫిరాయింపు ఎమ్మెల్యేపై

# విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ముగియనున్నప్పటికీ ఇప్పటి వరకు దానం అఫిడవిట్లు దాఖలు చేయలేదు.

## నేపాల్‌లో మళ్లీ జెన్ జెడ్ నిరసనలు

మొదటిపేజీ తరువాయి..

కార్యకర్తలు జెన్ జెడ్ యువకులపై దాడి చేసినట్లు ఆరోపణలు చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో సిమారా ప్రాంతంలో కొత్తగా ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. పోలీసులు టియర్ గ్యాస్‌లు వాడినా ప్రయోజనం లేకపోవడంతో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 8 గంటల వరకు కర్ఫ్యూ విధించారు. బారా జిల్లాలో గురువారం ఉదయం నుంచే ఘర్షణలు ప్రారంభమయ్యాయి. సిమారా చౌక్ వద్ద ఎయిర్‌పోర్ట్ సమీపంలో జెన్-%ఓ% నాయకుడు సమ్రాట్ ఉపాధ్యాయ్ సహా ఏడుగురు యువకులు గాయపడ్డారు. 10-12 మంది సిపిఎన్-యుఎమ్ఎల్ కార్యకర్తలు శాంతియుతంగా సమావేశమైన యువకులపై దాడి చేశారని వారు ఆరోపించారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు టియర్ గ్యాస్‌లు ప్రయోగించారు. సిమారా ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు తాత్కాలికంగా ఆపేశారు. జెన్ జెడ్ నిరసనలు మొదట్లో ప్రభుత్వం సోషల్ మీడియా నిషేధం కారణంగా ప్రారంభమయ్యాయి. ఈ తిరుగుబాటు 76 మంది మరణాలకు, మాజీ ప్రధాని కేపీ ఒలి రాజీనామా ఇవ్వడానికి దారితీసింది.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967